జిల్లాలో విభిన్న శాఖలపై సమగ్ర సమీక్ష సమావేశం




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

సే నో టూ ప్లాస్టిక్!




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 157 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- బుధవారం 04 జూన్ 2025



## ఐపిఎల్ విజేత

# ఆర్‌సిబి

- ఐపీఎల్ ఫైనల్లో పంజాబ్‌పై ఉత్కంఠ విజయం
- 18 వ సీజన్‌లో తీరిన బెంగళూరు కల
- ఫైనల్‌లో తడబడ్డ పంజాబ్
- ఆర్‌సీబీ ఖాతాలో తొలి టైటిల్
- రాణించిన బెంగళూరు బౌలర్లు
- తుది మెట్టుపై కింగ్స్ బోల్తా
- 18 ఏండ్ల కోహ్లీ నిరీక్షణ ఫలించిన వేళ

## 24 గంటలు అందుబాటులో

# మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్

● వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా ముందస్తు చర్యలు ● వర్షాకాల సన్నద్ధతపై సిఎం రేవంత్ సమీక్ష



**హైదరాబాద్,03(పిసిడబ్ల్యూ న్యూస్):** అనుకున్న సమయానికంటే ముందే నైరుతి రుతు పవనాలు తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించాయి. ఈ నేపథ్యంలో భారీ వర్షాలు కురవనున్నాయంటూ ఇప్పటికే వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో వర్షాకాల సన్నద్ధతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మంగళవారం హైదరాబాద్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్ 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే గుర్తించిన 141 వాటర్ లాగింగ్ పాయింట్స్‌లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ పనుల్లో పురోగతిపై ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. హార్వెస్టింగ్ వెల్స్‌లోకి చేరే వర్షపు నీటిని ఆటోమేటిక్ పంపుల ద్వారా బయటకు పంపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టాలంటూ ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాలు, వరదలకు సంబంధించి కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మానిటరింగ్ చేసేందుకు వివరాలు 2లో



## వరంల్‌లో కరోనా

# కలకలం

**వరంగల్,జూన్ 03(పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లాలో కరోనా కలకలం సృష్టిస్తోంది. వరంగల్‌లో ఓ ప్రైవేటు– ఆస్పత్రిలో ఆరుగురుకి కరోనా పాజిటివ్ వచ్చినట్లు– తెలుస్తోంది. తీవ్రమైన దగ్గు, జ్వరం, జలుబు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగడంతో కరోనా నిర్ధారణ పరీక్ష చేయగా పాజిటివ్ వచ్చినట్లు– తెలుస్తోంది. దీంతో వరంగల్ ప్రజలు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని నెటిజన్లు కోరుతున్నారు. వరంగల్‌ను కం–టైన్‌మెంట్ జోన్ ప్రకటిస్తే బాగుంటుందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది.

# ట్రంప్ ఫోన్‌తో మోడీ సరెండర్

● ఆపరేషన్ సింధూర్‌కు అందుకే బ్రేక్ ● రాహుల్ గాంధీ విమర్శలు



**భోపాల్,జూన్ 03(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆపరేషన్ సింధూర్ కొనసాగుతున్న సమయంలో కాల్పుల విరమణకు అంగీకరించడంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి ఫోన్‌కాల్ రాగానే ప్రధాని నరేంద్ర మోదీ సరెండర్ అయ్యారని ఆరోపించారు. భోపాల్‌లోని రవీంద్ర భవన్‌లో మంగళవారం నాడు జరిగిన పార్టీ సదస్సులో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, బీజేపీ–ఆర్‌ఎస్‌ఎస్ నేతలపై చిన్న ఒత్తిడి వచ్చినా సరే భయపడి పారిపోతారని వివరాలు 2లో



# రాగల రెండురోజులు తేలికపాటి వర్షాలు

- హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

**హైదరాబాద్,03(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో రాగల రెండురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న వివరాలు 2లో

## రైతులకు రక్షణగా

# భూ భారతి చట్టం

- రైతులను దగా చేసిన ధరణి పోర్టల్
- అత్యంత పారదర్శకంగా భూభారతి
- కొత్త చట్టాలపై అవగాహన సదస్సులో భట్టి





# కెసిఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు

- నిరసనగా నేడు జాగృతి మహాధర్నా

**హైదరాబాద్,జూన్ 03(పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ నోటీసులు ఇచ్చినందుకు నిరసనగా తెలంగాణ జాగృతి భారీ ధర్నాకు పిలుపునిచ్చింది. జూన్ 4న బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ మహాధర్నా ఇందిరా పార్క్ వద్ద జరగనుంది. ఈ ధర్నాను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్వయంగా నేతృత్వం వహించనున్నారు. కేంద్ర సంస్థలు కేసీఆర్‌పై టార్గెట్ చేసినట్లు ఆరోపిస్తూ, ఇది రాజకీయ కుట్రగా అభివర్ణిస్తూ జాగృతి నిరసన కార్యక్రమాన్ని చేపట్టనుంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు సంబంధించి కేసీఆర్‌కు నోటీసులు రావడం, దానిపై తెలంగాణ భవనుల నుండి కార్యకర్తల్లో వివరాలు 2లో

## అమెరికాలో ఇబ్బంది

# పడితే చెప్పండి

- వారికి బిఆర్ఎస్ అండగా నిలుస్తుంది
- అవసరమైన పక్షంలో న్యాయసహాయం కూడా అందిస్తాం
- అమెరికా చట్టాలకు అనుగుణంగా నడుచుకోవాల్సిందే
- మంచి మార్పు దివఘా విద్యార్థులు కృషి చేయాలి
- డాలస్ పర్యటనలో విద్యార్థులతో కెటిఆర్



**హైదరాబాద్,జూన్ 03(పిసిడబ్ల్యూ న్యూస్):** అమెరికాలో వివిధ కారణాలతో ఇబ్బందులు పడే భారతీయ విద్యార్థులకు అండగా నిలబడతామని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నో ఆశలతో ఉన్నత విద్య కోసం వచ్చిన విద్యార్థులు, అవగాహన లేక ఏమైనా తప్పు చేస్తే వారికి అవసరమైన న్యాయ సహాయం అందించేం దుకు బీఆర్‌ఎస్ అమెరికా విభాగం తరపున ప్రయత్నం చేస్తామని తెలిపారు. అమెరికా వచ్చిన విద్యా ర్థులు ఏదైనా కారణంతో తిరిగి వస్తే అతనితో పాటు వారి కుటుంబం ఎంతో ఆవేదనకు గురవు తుందన్నారు చెప్పారు. అందుకే విద్యార్థులకు అండగా నిలబడేందుకు నిర్ణయం తీసుకు న్నామని వెల్లడించారు. అయితే విద్యార్థులు కూడా అమెరికా చట్టాలను, అక్కడి సమాజంలో వస్తున్న మార్పులను అర్థం చేసుకొని మసులు కోవాలని సూచించారు. స్థానిక చట్టాలతో పాటు– ఇక్కడి పరిస్థితులను వివరాలు 2లో

# బనకచర్ల ప్రాజెక్ట్ మాకు సమ్మతంకాదు

- దీనిపై ఇప్పటికే కేంద్రానికి ఫిర్యాదు చేశాం
- తెలంగాణ ప్రయోజనాలకు ఇది వ్యతిరేకం
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్,జూన్ 03(పిసిడబ్ల్యూ న్యూస్):** గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి స్పష్టం చేశారు. అందులో భాగంగా ఈ ప్రాజెక్ట్‌ను అడ్డుకునేందుకు తాము ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించ బోమని అన్నారు. తెలంగాణ ప్రయోజనాలకు ఇది భంగం కలిగిస్తుంద న్నారు. మంగళవారం హైదరాబాద్‌లో వివరాలు 2లో

# రేపు తెలంగాణ కేబినేట్ భేటీ

- పలు కీలక అంశలపై చర్చించే అవకాశం



**హైదరాబాద్,జూన్ 03(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం కీలక అభివృద్ధి, పరిపాలనా అంశా లపై చర్చించేందుకు జూన్ 5న కేబినెట్ సమావేశం నిర్వహించ నుంది. మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది.

వివరాలు 2లో



# ఐపిఎల్ విజేత ఆర్‌సిబి

- ఐపీఎల్ ఫైనల్లో పంజాబ్‌పై ఉత్కంఠ విజయం
-18 వ సీజన్‌లో తీరిన బెంగళూరు కల
- ఫైనల్‌లో తడబడ్డ పంజాబ్
- ఆర్‌సీబీ ఖాతాలో తొలి టైటిల్
- రాణించిన బెంగళూరు బౌలర్లు
-తుది మెట్టుపై కింగ్స్ బోల్తా
- 18 ఏండ్ల కోహ్లీ నిరీక్షణ ఫలించిన వేళ

ఐపీఎల్ ట్రోఫీ కోసం 18 ఏండ్లుగా వేచి చూస్తున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) కల ఎట్టకేలకు నెరవేరింది. రెండు నెలల పాటు పదిజట్లతో సాగిన ధనాధన్ సమరంలో ఒక్కో మెట్టు అధిగమిస్తూ, ఎదురైన సవాళ్లను దాటుకుంటూ ఫైనల్ చేరిన ఆర్‌సీబీ.. 18వ సీజన్‌లో తమ టైటిల్ కలను నెరవేర్చుకుంది. ఐపీఎల్‌లో ప్రతి సీజన్ ఆరంభానికి ముందు 'ఈ సాలా కప్ నమ్దే' అంటూ హంగామా చేసే అభిమానుల ఆశలను నెరవేర్చుతూ టైటిల్‌ను తొలిసారి ముద్దాడింది. సీజన్ ఆసాంతం దుమ్మురేపిన పంజాబ్ కింగ్స్‌కు మరోసారి ఆఖరి మెట్టుపై నిరాశ తప్పలేదు. బంతితో పాటు బ్యాట్‌తోనూ విఫలమైన ఆ జట్టు రన్నరప్‌తో సరిపెట్టుకుంది.

# ట్రంప్ ఫోన్‌తో మోడీ సరెండర్

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. ట్రంప్ అక్కడి నుంచి ఫోన్ చేసి చెప్పగానే మోడీ సరెండర్ అయ్యారని విమర్శించారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 1971 సంక్షోభంలో నిర్ణయాత్మక వైఖరి ప్రదర్శించారని రాహుల్ గుర్తుచేశారు. 1971లో అమెరికా సెవెన్త్ ఫ్లీట్ వచ్చినప్పుడు, నేను ఏమి చేయాలో అదే చేస్తానంటూ ఇందిరాగాంధీ చెప్పారని అన్నారు. కానీ ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ నేతలకు మాత్రం ఇండిపెండెన్స్ సమయం నుంచీ లొంగుబాటు- లేఖలు రాయడం అలవాటని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ లొంగిపోదని చెప్పారు. గాంధీ, నెహ్రూ, సర్దార్ పటేల్ లొంగిపోయే వ్యక్తులు కారని, సూపర్ పవర్‌లను ఎదిరించి పోరాటం చేశారని చెప్పుకొచ్చారు. కాగా, ఇండియా-పాక్ మధ్య కాల్పుల విరమణకు ఎవరూ మధ్యవర్తిత్వం చేయలేదని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇటీ-వల వివరణ ఇచ్చింది. ఇరుదేశాల డీజీఎంఏలు నేరుగా చర్చించి కాల్పుల విరమణకు నిర్ణయించినట్టు- ఎంఈఏ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన మే 7 నుంచి.. కాల్పుల విరమణ జరిగిన మే 10 వరకూ కేవలం మిలటరీ పరిస్థితిపైనే భారత్, అమెరికా మధ్య సంభాషణలు జరిగాయే కానీ, సుంకాల అశం ఎక్కడా ప్రస్తావనకు రాలేదన్నారు.

# రాగల రెండురోజులు తేలికపాటి వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

సిరిసిల్ల, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉందని.. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. బుధవారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కొనసాగే అవకాశాలున్నాయని చెప్పింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో జనగామ, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, వికారాబాద్‌తో పాటు- పలు జిల్లాల్లో తేలికపాలి వర్షాలు కురిశాయి. అత్యధికంగా జనగామ జిల్లా వడ్లకొండలో 1.7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

# కెసిఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)



తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఈ మహాధర్నా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రభుత్వ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తూ మాజీ సీఎం ప్రతిష్టను దెబ్బతీయాలని జరుగుతున్న చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జాగృతి ఈ నిరసన చేపడుతోందని కవిత పేర్కొన్నారు. ఈ మహాధర్నాలో జాగృతి కార్యకర్తలు, తెలంగాణ సంస్కృతి సంఘాల ప్రతినిధులు, నాయకులు భారీగా పాల్గొనే అవకాశం ఉంది. అధికార సంస్థల నిర్ణయాలను ప్రశ్నించే స్థాయిలో ఇది కీలక కార్యక్రమంగా మారనుంది.

# 24 గంటలు అందుబాటులో మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్

(మొదటి పేజీ తరువాయి)

ఒక వ్యవస్థను ఏర్పాటు- చేసుకోవాలని అధికారులకు సూచించారు. వర్షాలు పడినప్పుడు హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్, ఇతర సమస్యలు తలెత్తకుండా పోలీస్, ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్‌ఎంసీ విభాగాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ నాలుగు విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అసంపూర్తిగా ఉన్న నాలాల పూడికతీత పనులు వీలైనంతగా త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆయన కోరారు. ఇక సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపలనున్న కోర్ అర్బన్ రీజియన్‌లో సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. డీసిల్టింగ్ పనులను వేగవంతం చేయాలని సూచించారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని చెరువులు, నాలాలు, రోడ్ల విస్తరణ, అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక పాలసీని తయారు చేసే అంశాన్ని పరిశీలించాలని ఉన్నతాధికారులకు సీఎం సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ అధికారులు శేషాద్రి, మాణిక్ రాజ్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, హెచ్‌ఎండీఏ అధికారులతో పాటు ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రైతులకు రక్షణగా భూభారతి చట్టం

- రైతులను దగా చేసిన ధరణి పోర్టల్
- అత్యంతం పారదర్శకంగా భూభారతి
- కొత్త చట్టాలపై అవగాహన సదస్సులో భట్టి




**ఖమ్మం, 03(పిసిడబ్ల్యూ న్యూస్):** రైతులకు ఎంతో ఉపయోగపడేలా 'భూభారతి' చట్టాన్ని జాగ్రత్తగా రూపకల్పన చేశామని తెలంగాణ డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ రైతులకు మేలు చేసేలా చట్టాలురూపొందించిందని, గత బిఆర్‌ఎస్ మాత్రం రైతులను దగ చేసే చట్టాలను తెచ్చిందన్నారు. అందుకు ధరణి పోర్టలే నిదర్శనమన్నారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమాడులో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా భూభారతి చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. కొత్త చట్టాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ఆవిర్భావం జూన్ 2 రోజున భూ భారతి చట్టం అమల్లోకి వచ్చింది. భూ సమస్యలను లేకుండా చేసేందుకు రేవంత్ సర్కార్ చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా నేటి నుంచి ఈ నెల 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. భూ భారతి చట్టం చరిత్రాత్మకం అని అన్నారు. భూ సంస్కరణలు తెచ్చింది మొదట కాంగ్రెస్ పార్టీనే అని గుర్తు చేశారు. మొదటి చట్టం కాంగ్రెస్ దే.. రెండో చట్టం కూడా కాంగ్రెస్ పార్టీ చేసిందేనని స్పష్టం చేశారు. భూ సంస్కరణల చట్టం కూడా కాంగ్రెస్ తీసుకుని వచ్చిందని తెలిపారు. 2020 లో బీఆర్‌ఎస్ ధరణి చట్టాన్ని తీసుకొచ్చింది. ధరణి చట్టంతోనే సమస్యలు వచ్చాయన్నారు. కాంగ్రెస్ చట్టాలు రైతులకు మేలు చేస్తే.. బీఆర్‌ఎస్ చట్టాలు ప్రజలకు ఇక్కట్లను తెచ్చాయన్నారు. ధరణిలో కరెక్షన్ చేయడానికి కూడా అవకాశం లేకుండా చట్టం చేశారన్నారు. ధరణికి తాళం వేసుకుని కూర్చున్నారు..భూములు కబ్జా చేసి అక్రమాలకు పాల్పడి వాటిని మార్చకుండా చేసేందుకు ధరణికి తాళం వేసేశారు ఆనాటి పెద్దలు అని మండిపడ్డారు. అనాడు బూర్గుల రామకృష్ణ రావు గురించి ఎలా చెబుతామో నేడు పొంగులేటి గురించి కూడా అలా చెప్పుకోవాల్సి ఉంటుంది. గతంలో భూమికి పన్ను కట్టేవాళ్ళము. నేడు అది లేకుండా పోయింది. గతంలో జమాబంది వుండడం ద్వారా వివాదాలకు ఆస్కారం లేకుండా పోయింది. అసైన్ మెంట్ కమిటీలు లేకపోవడం వల్ల నష్టం కూడా జరిగిందని వెల్లడించారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి వల్ల భూసమస్యలు పరిష్కారం కాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతిని తీసుకొచ్చింది. భూ సమస్యలు లేని తెలంగాణ కోస ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రైతుల భూ సమస్యలు తీర్చాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి ఆర్వోఆర్ యాక్ట్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. నేటి నుంచి ఈ నెల 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించదని భట్టి అన్నారు. భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశాలు జారీ చేసింది. మానవీయ కోణంలో భూసమస్యలను పరిష్కరించాలని కోరింది. ప్రజల వద్దకే రెవెన్యూ అనే నినాదంతో అన్నీ రెవెన్యూ గ్రామాలకు తహశీల్దార్ తో కూడిన బృందం వెళ్లనుంది. ఆయా గ్రామాల్లో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించ నున్నారు. మండలాల వారిగా రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ ని ప్రకటించి ఏ రోజున ఏ గ్రామంలో సదస్సు జరుగుతుందనేది ప్రజలకు తెలిసేలా ప్రచారం చేస్తున్నారు. భూ భారతి చట్టం ద్వారా ధరణిలో పరిష్కారం కాని సాదా బైనామా, మిస్సింగ్ సర్వే నంబర్, రైతు వివరాలల్లో తప్పులు, డిజిటల్ సిగ్నిచర్ పెండింగ్, అసైన్డ్ టు పట్టా క్లాసిఫికేషన్, ప్రోహిబిటెడ్ జాబితా మార్పు, సక్సెషన్, పెండింగ్ మ్యుటేషన్, భూసేకరణ సమస్యలు, ఫారెస్ట్, ఇరిగేషన్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ల మధ్య డిస్ప్యూట్ ఉన్న భూముల మార్పు, తదితర అంశాల కోసం భూ భారతి ఆర్వోఆర్ చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని గుర్తు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మనుషులకు ఆధార్ లాగే భూములకు త్వరలో భూధార్‌ను తీసుకొస్తామని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భూభారతి చట్టం తెచ్చామన్నారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించి భూములను సర్వే చేయిస్తామని తెలిపారు. గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి 3,500 మంది రెవెన్యూ అధికారులను నియమిస్తున్నామని పొంగులేటి చెప్పారు. మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే విప్లవాత్మక చట్టాన్ని తమ ప్రభుత్వం తెచ్చిందన్నారు. దశాబ్దాలుగా ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా.. భూముల సమస్యలు పరిష్కారం కాలేదని చెప్పారు. భూభారతితో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. దేశంలోనే తెలంగాణను అగ్రభాగంలో నిలపాలన్నదే తమ లక్ష్యమని, ప్రజలు ఇచ్చిన శక్తి, ధైర్యంతో ముందుకు వెళుతున్నామని మంత్రి వ్యాఖ్యానించారు. రెవెన్యూ శాఖలో ఉన్న ఇబ్బందులు కష్టాలు ఈ భూ భారతి చట్టంతో పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు. భూ సమస్యలన్నింటికీ భూ భారతి శాశ్వత పరిష్కారమని అన్నారు. అసాధ్యమైన వ్యవస్థలను సరిదిద్దుకుంటూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. గత పాలకుల హాయాంలో ఆర్థిక విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని చక్కదిద్దుకుంటూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు.

# అమెరికాలో ఇబ్బంది పడితే చెప్పండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రతీ ఒక్క విద్యార్థి అవగాహన చేసుకోవాలన్నారు. అమెరికా లోని డాలస్ పర్యటనలో ఉన్న కేటీఆర్.. యూని వర్సిటీ ఆఫ్ టెక్సాస్ డల్లాస్‌లో చదువుకుంటున్న విద్యార్థులతో మాట్లాడారు. వర్సిటీ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. కేవలం ఉద్యోగాల కోసం మాత్రమే కాకుండా సమాజంలో, ప్రపంచంలో మంచి మార్పు తీసుకువచ్చే దిశగా ప్రయత్నం చేయాలని విద్యార్థులకు సూచించారు. ప్రపంచవ్యాప్తంగా గొప్ప ఆవిష్కరణలు వస్తున్నాయన్న కేటీఆర్, ఇన్నోవేషన్ రంగంలో ప్రపంచ దేశాలతో భారత్ పోటీపడి రాణించాల్సిన అవసరం ఉందన్నారు. అమెరికాలోని ఉన్నత విద్యా సంస్థల్లో చదువుతున్న భారతీయ విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలన్నారు. రిస్కు తీసుకున్నప్పుడు మాత్రమే కలలు సాకారం అవుతాయి అనడానికి కేసీఆర్ జీవితమే సాక్ష్యమని చెప్పారు. అమెరికా పోవాలన్నా, చదువు కోవాలన్నా ఎన్నో వ్యయ ప్రయాసలకు గురయ్యే వాళ్లమన్న కేటీఆర్.. ప్రపంచం వేగంగా మారిపోయి ఇప్పుడు అనేక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. దాంతోపాటే అమెరికా విద్య కూడా అనేక మందికి అందుబాటులోకి వచ్చిందన్నారు. కేవలం ర్యాంకుల కోసమో, గ్రేడ్ల కోసమో కాకుండా జీవితంలో సాధించాల్సిన ప్రధాన లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. చూస్తుండగానే మనిషి జీవితంలో 50 ఏండ్లు పూర్తవుతాయని ఇంత స్వల్ప కాలంలోనే తమ కలలు, ఆకాంక్షలను అందిపుచ్చుకోవాలన్నారు. లక్ష్యం వైపు సాగే క్రమంలో అవరోధాలు ఎదురైనా, మనతోనే ఉన్న వ్యక్తులు వెనక్కి లాగినా నిబద్ధతతో ముందుకు పోవాలని చెప్పారు. రాజకీయాల్లో చిన్న వయసుగా పరిగణించే నాలుగు పదుల వయసులో పదవులను త్యాగం చేశారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- కోసం ఉద్యమం మొదలుపెట్టిన రోజు అనేకమంది ఆయనను అవహేళన చేశారని తెలిపారు. కానీ 14 సంవత్సరాల నిరంతర పోరాటం తర్వాత ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నప్పుడు సమాజంలోని ప్రతి ఒక్కరు కేసీఆర్‌పై ప్రశంసల కురిపించారని చెప్పారు. అమెరికాలో చదువుకుని ఇండియాకి తిరిగి వచ్చి కంపెనీలు ప్రారంభించాలని విద్యార్థులను కోరారు. మనదేశంలో ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ అనేక అవకాశాలు కూడా ఉన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. మేథోవలస (ఇసశ ఉసశ) మన దేశానికి పెను సవాలుగా మారిందని చెప్పారు. దేశాభివృద్ధిలో, తెలంగాణ అభివృద్ధిలో విదేశాల్లో చదువుకుంటున్న యువత భాగం కావాలని పిలుపునిచ్చారు. ఇకపోతే అక్కడ తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. దీనిలో భాగంగా డాలస్‌లో అమెరికాలోనే అతి పెద్దదైన మహాత్మాగాంధీ విగ్రహాన్ని సందర్శించారు. అక్కడ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహమే ఆయుధాలుగా భారతీయులందరినీ గాంధీ సమాయత్తం చేశారన్నారు. బ్రిటిష్ బానిస సంకెళ్ల నుంచి దేశాన్ని విడిపించి స్వాతంత్ర్యం తీసుకొచ్చేందుకు కృషి చేశారని కొనియాడారు. అందుకే ప్రపంచ వ్యాప్తంగా నేటికీ గాంధీని ప్రశంసిస్తూనే ఉంటారని చెప్పారు. అలాంటి విశ్వనాయకుడి విగ్రహాన్ని ఇంత పెద్ద ఎత్తున డాలస్‌లో నెలకొల్పడంలో మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.ప్రసాద్ తోటకూర, కార్యవర్గ సభ్యుల కృషిని కేటీఆర్ అభినందించారు. అనంతరం ఆ సంఘం వ్యవస్థాపక కార్యదర్శి రావు కల్వాల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు, దశాబ్దకాలం పాటు రాష్ట్ర అభివృద్ధికి మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్, వారి కుటుంబసభ్యులు చేసిన కృషి, త్యాగాలను రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మరువలేరని చెప్పారు. గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం కేసీఆర్ మార్గనిర్దేశరలో కేటీఆర్ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. కేసీఆర్ విజన్ తెలంగాణకు ఒక గళాన్ని ఇచ్చిందన్నారు. డా.ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ అమెరికాలో అతి పెద్దదైన గాంధీ స్మారకస్థలిని నిర్మించి 10 సంవత్సరాలు పూర్తయిందన్నారు. ఈ నిర్మాణం ప్రవాస భారతీయుల సమష్టి కృషి, ఐకమత్యానికి నిదర్శనమని చెప్పారు. దీన్ని సాకారం చేసేందుకు అనుమతులు ఇచ్చిన నగర అధికారులు, దాతలు, కార్యవర్గ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రాంతాలు, పార్టీలకు అతీతంగా డాలస్ సందర్శనకు వచ్చినవారు ఈ గాంధీ స్మారకస్థలిని సందర్శిస్తూనే ఉన్నారని చెప్పారు. అనంతరం కేటీ-ఆర్‌ను బోర్డు సభ్యులు రావు కల్వాల, బీఎన్ రావు, తైయాబ్ కుండావాలా, మురళి వెన్నం, రాజేంద్ర వంకావాలా, అనంత్ మల్లవరపు, వినోద్ ఉప్పు, షబ్నం మాడ్గిల్‌తో కలిసి డా.ప్రసాద్ తోటకూర ఘనంగా సన్మానించారు. వందలాది ప్రవాస భారతీయులు హాజరయ్యారు.

# బనకచర్ల ప్రాజెక్ట్ మాకు సమ్మతంకాదు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ దృష్టికి తీసుకు వెళ్లి.. మాట్లాడామన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మించ కుండా అడ్డుకోవాలని ఆయన్ని కోరామని చెప్పారు. అలాగే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అభ్యంతరాలపై ఇప్పటికే కేంద్రానికి తెలియజేశామన్నారు. ఆ క్రమంలో గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, కేంద్ర జల్‌శక్తి మంత్రికి లేఖలు రాసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి ఇంకా ఎలాంటి ప్రయత్నాలు చేయాలో అవన్నీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గోదావరి నదికి వరద పోటెత్తే క్రమంలో నీరు సముద్రం పాలవుతుంది. ఈ నేపథ్యంలో ఆ నీటిని ప్రజా ప్రయోజనాల కోసం మళ్లించాలని ఏపీలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. అందులోభాగంగా బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా ఆ వరద నీటిని రాయలసీమతోపాటు ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు మళ్లించాలని భావించింది. తద్వారా తాగు, సాగు నీటి అవసరాలు తీర్చవచ్చని చెప్పింది. ఆ క్రమంలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై కేంద్రంతో ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు చర్చించారు. అలాగే ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను సైతం కేంద్రానికి లేఖ ద్వారా సీఎం చంద్రబాబు వివరించారు. ఈ నేపథ్యంలో జూన్ 2వ తేదీన న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శితోపాటు- ఆ శాఖ ఉన్నతాధికారులతో ఏపీ జలవనరులు శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, ఏపీ ప్రభుత్వ నీటి సలహదారు వెంకటేశ్వరరావు సమావేశమయ్యారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం గురించి కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శికి ఏపీ అధికారులు సోదాహరణగా వివరించారు. ఈ సందర్బంగా ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల తెలంగాణకు ఏమైనా నష్టం జరిగే అవకాశముందా అనే విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ అధికారులు.. ఏపీ అధికారులను ప్రశ్నించగా.. వాటికి సైతం రాష్ట్ర అధికారులు స్పష్టమైన వివరణ ఇచ్చినట్లు- తెలుస్తుంది. ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఏపీ ప్రభుత్వం రూ. 81 వేల కోట్లతో నిర్మించ తలపెట్టిన సంగతి తెలిసిందే. మరోవైపు బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణంపై ఇప్పటికే బీఆర్‌ఎస్ నేత, ఎమ్మెల్సీ కె. కవిత అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌ను ఏపీ నిర్మిస్తుందని ఆమె ఇటీవల మీడియాలో మాట్లాడుతూ గుర్తు చేశారు. ఈ అంశంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.

# రేపు తెలంగాణ కేబినేట్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలకు వేదిక కానుంది. ఈ సమావేశంలో పలు ముఖ్య అంశాలపై చర్చ జరగనుంది. ముఖ్యంగా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ ఇచ్చిన నివేదికపై ఈ సమావేశంలో విశ్లేషణ జరగనుంది. పాత పింఛన్ విధానం, ప్రమోషన్లు, బదిలీలు, ఖాళీల భర్తీ తదితర అంశాలపై తీసుకునే నిర్ణయాల కోసం ఇది కీలకంగా మారింది. వివాదాస్పదంగా మారిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇటీవల నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, విజిలెన్స్ విభాగాలు సమర్పించిన నివేదికలపై కేబినెట్‌లో చర్చించనున్నారు. లోపాల పరిశీలన, బాధ్యుల నిర్ధారణ, తదుపరి చర్యలపై మంత్రివర్గం నిర్ణయాలు తీసుకునే అవకాశముంది. యువత కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'రాజీవ్ యువ వికాసం' పథకం అమలు అంశంపై కూడ కేబినెట్ చర్చించనుంది. ఇందులో భాగంగా యువతకు శిక్షణ, ఉపాధి అవకాశాలు, స్కిల్లింగ్ కేంద్రాల ఏర్పాటు- వంటి అంశాలు చర్చకు రానున్నాయి. ఈ సమావేశం ద్వారా రాష్ట్ర పరిపాలనలో కీలక మలుపులు వచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా, ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన అంశాల్లో సానుకూల నిర్ణయాలు తీసుకునే సూచనలు కనిపిస్తున్నాయి.

# జిల్లాలో విభిన్న శాఖలపై సమగ్ర సమీక్ష సమావేశం



**మహబూబాబాద్ జిల్లా, జూన్ 03(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు పౌరులకు అందుతున్న సేవలపై సమీక్ష నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 03 జూన్ 2025 న ఉదయం విస్తృత స్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారుడు వేం. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డా. జాటోత్ రామచంద్రనాయక్ మహబూబాబాద్ శాసనసభ్యులు శ్రీ భూక్య మురళినాయక్ మహబూబాబాద్ లోక్‌సభ సభ్యులు పోరిక బలరాం నాయక్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ ఎస్పీ , జాయింట్ కలెక్టర్లు, వివిధ శాఖల అధిపతులు ఇతర ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమీక్షలో జిల్లా వ్యాప్తంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, నీటి పారుదల, గృహ నిర్మాణం, రహదారులు, మిషన్ భగీరథ, హరితహారం, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి, డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం, దళిత బంధు అమలు తదితర అంశాలపై విపులంగా చర్చ జరిగింది. అధికారులకు ప్రాజెక్టుల పురోగతిపై సమగ్ర నివేదికలు సమర్పించమని సూచించడమే కాక, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంపై గట్టి చర్యలు తీసుకోవాలని సూచించబడింది. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి అధికారుడు ప్రజలతో నేరుగా సంబంధం కలిగి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేయాలి. జిల్లా అభివృద్ధిలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకం. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న నిధులను సమర్థవంతంగా వినియోగించి, ప్రజల అభ్యున్నతికి పని చేయాలి అని తెలిపారు. ప్రభుత్వ విప్ డా. రామచంద్రనాయక్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన పథకాలు గ్రామస్థాయికి చేరాలంటే అధికారులు ప్రామాణికతతో పనిచేయాలి. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి వంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం లక్ష్యం అని అన్నారు. కలెక్టర్ జిల్లా స్థాయిలో కొనసాగుతున్న పనుల పురోగతిపై సమీక్ష నిర్వహిస్తూ, అధికారులకు పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఎస్పీ శాంతి భద్రతల పరిస్థితిపై సమీక్షించి, సమర్థవంతమైన పోలీసు విధానం అమలులో ఉందని తెలిపారు. ఈ సమీక్షలో అన్ని శాఖల అధికారి ప్రతినిధులు తమ విభాగాల పనులపై వివరాలు అందించారు. సమావేశం ముగింపు సందర్భంగా ప్రజాప్రతినిధులు మరియు అధికారుల మధ్య అభిప్రాయాల మార్పిడి జరిగింది.

## భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు



**హనుమకొండ, జూన్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె. ఆర్. నాగరాజు అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం పున్నేలు గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సును రెవెన్యూ అధికారులు నిర్వహించారు. ఈ సదస్సును వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సందర్శించారు. భూభారతి రెవెన్యూ సదస్సులో భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు దరఖాస్తు చేస్తున్న తీరును వారు పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు దరఖాస్తుదారులతో ఎమ్మెల్యే, కలెక్టర్ మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు మాట్లాడుతూ.. భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలను పరిష్కరించుకునే అవకాశం లభించిందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం జూన్ మూడో తేదీ నుండి 20వ తేదీ వరకు భూ భారతి రెవెన్యూ సదస్సులను గ్రామాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించి భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు, స్థానిక తహసీల్దార్ విక్రమ్ కుమార్, ఇతర అధికారులతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

## 9వ వార్డు కాలనీలో చెరువు, మత్తడి కాలువలో నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోండి

- కమిషనర్‌కు ఇచ్చిన వినతి పత్రంలో

కోరిన తాజా మాజీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి



**పరకాల, జూన్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** గతంలో 9వ వార్డులోని శ్రీనివాస కాలనీ లో వర్షకాలం వచ్చినప్పుడు దామెర చెరువు మత్తడి పడి కాలనీలోకి నీరు చేరి కాలనీ వాసులు తీవ్ర ఇబందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే నివారణ చర్యలు తీసుకోవాలని కోరుతూ పరకాల కమిషనర్ కు తాజా మాజీ కౌన్సిలర్ పూర్ణాచారి వార్డు ప్రజలతో కలిసి కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. వారి సమస్య పరిష్కారం కోసం కాలనీ ప్రజల సహకారంతో 9వ వార్డు కౌన్సిలర్ గా గత ఎమ్మెల్యే దగ్గరికి అనేక సార్లు వెళ్లి దామెర చెరువు మత్తడి కాలువ నిర్మాణం కోసం సుమారు రూ. 13 కోట్లు నిధులు మంజూరు చేయించానని, అట్టి నిర్మాణం పూర్తి కాకుండా అసంపూర్తిగానే ఉన్న నేపథ్యంలో.. అట్టి కాలువలో చుట్టు పక్కల వారు చెట్ల కొమ్మలు చెత్త, చేదారం వేయడం వలన రానున్న వర్షాకాలం లో నీరు నిలువ ఉండే ఇబ్బంది అయ్యే పరిస్థితి నెలకొని ఉన్నందున దయమయులైన మీరు ఆ కాలువను శుభ్ర పరిచల్సిందిగా వార్డు ప్రజల తరుపున కొరుకోంటున్నాము. అలాగే 9 వ వార్డులో సైడ్ డ్రైనేజీలు, చెత్తకుప్పలు దోమల నివారణ తదితర సమస్యలపై దృష్టి పట్టగలరని తాజా మాజీ కౌన్సిలర్ పూర్ణాచారి కమిషనర్ కి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు.

## సే నో టూ ప్లాస్టిక్!

- పీసీబీ పోస్టరును మంత్రి కొండా సురేఖ విడుదల
- ఈ మహత్తర ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యవ్వాలని మంత్రి పిలుపు



**హనుమకొండ, జూన్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రాన్ని ప్లాస్టిక్ రహిత స్టేట్ గా చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. తెలంగాణలో ఎవరూ ప్లాస్టిక్ వాడొద్దని.. పర్యావరణాన్ని నష్టపరచొద్దని మంత్రి చెప్పారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి(పీసీబీ) పోస్టరును మంగళవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం–2025 సందర్భంగా "ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం" అనే థీమ్‌తో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ... ఈ పోస్టర్లు పర్యావరణం, వన్యప్రాణులు, మానవ ఆరోగ్యంపై ప్లాస్టిక్ కాలుష్యం వల్ల కలిగే హానికరమైన ప్రభావాల గురించి అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నాయన్నారు. స్థిరమైన పద్ధతులను అవలంభించడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, రీసైక్లింగ్ చేయడం, సరైన వ్యర్థాల నిర్వహణ అవసరాన్ని మంత్రి నొక్కి చెప్పారు. పర్యావరణ పరిరక్షణలో సమాజ భాగస్వామ్యాన్ని, వ్యక్తులు పాల్గొనేలా ప్రోత్సహించి ప్లాస్టిక్ కాలుష్యానికి వ్యతిరేకంగా చర్యలు చేపట్టాలని మంత్రి సురేఖ సూచించారు. పర్యావరణ సమస్యలను పరిష్కరించడంలో, స్థిరత్వాన్ని ప్రోత్సహించడంలో రాష్ట్రం ప్రభుత్వ నిబద్ధతను మంత్రి నొక్కి చెప్పారు. పోస్టర్ విడుదల కార్యక్రమంలో టీజీ పీసీబీ మెంబర్ సెక్రటరీ గుగులోత్ రవి, తదితర అధికారులు పాల్గొన్నారు.

## పంట దిగుబడికి పునాది నాణ్యమైన విత్తనం: సహాయ వ్యవసాయ సంచాలకులు. (ఏడిఏ) సునీత..



**హుజురాబాద్, జూన్ 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** అధిక దిగుబడులకు నాణ్యమైన విత్తనాల వాడకం అత్యవసరమని హుజురాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడిఏ) సునీత అన్నారు. మంగళవారం హుజురాబాద్ రైతు వేదికల్లో జరిగిన "రైతన్నకు నేస్తం" కార్యక్రమంలో భాగంగా నాణ్యమైన విత్తనాల పంపిణీలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ, రైతులు వ్యవసాయ పరిశోధన స్థానాల నుండి నాణ్యమైన విత్తనాలను సేకరించి, కొన్ని మెళకువలు పాటిస్తే అదే విత్తనాలను రెండు నుండి మూడు సంవత్సరాల వరకు వాడుకోవచ్చని సూచించారు. పంటల సాగులో నాణ్యమైన విత్తనాల పాత్రను గుర్తించిన వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈ సంవత్సరం "నాణ్యమైన విత్తనం – రైతన్నకు నేస్తం" అనే కార్యక్రమాన్ని చేపట్టిందని ఆమె తెలిపారు. ఈ పథకం ద్వారా హుజురాబాద్ డివిజన్‌లోని అన్ని రెవెన్యూ గ్రామాలకు ఎంపిక చేయబడిన అభ్యుదయ రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించి, రాబోయే పంట కాలాలకు ప్రతి గ్రామం విత్తన స్వయం సమృద్ధి సాధించేలా చర్యలు తీసుకోనున్నట్లు సునీత వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల జమ్మికుంట ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సెరికల్చర్ ఏడీ రసీద్, హుజురాబాద్ వ్యవసాయ అధికారి భూమిరెడ్డి, ఏఈఓలు సతీష్, నిఖిల్, రైతులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐల నందు మొదటి దపా అడ్మిషన్స్-2025 గురించి నోటిఫికేషన్..



**కరీంనగర్ జిల్లా, జూన్ 03(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ మరియు ప్రైవేటు ఐటిఐ ల నందు మొదటి దపా అడ్మిషన్స్–2025 గురించి పదవ తరగతి పాస్ అయిన విద్యార్థిని, విద్యార్థులకు అడ్మిషన్ ఆగస్టు 2025 నోటిఫికేషన్ కై, కరీంనగర్ ప్రభుత్వ ఐటిఐ తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు ఐటీలలో అడ్మిషన్ల నిమిత్తం నోటిఫికేషన్ జారీ అయింది. కరీంనగర్ లో ఈ క్రింది ట్రేడ్స్ లలో అడ్మిషన్స్ లకోసం, ఎలక్ట్రిషియన్ – (2 సంవత్సరములు), ఎలక్ట్రానిక్ మెకానిక్ – (2 సంవత్సర ములు), డ్రాఫ్ట్స్ మన్ సివిల్– (2 సంవత్సరములు), కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ (COPA ఒక సంవత్సరం), డ్రెస్ మేకింగ్ – (ఒక సంవత్సరం), వెల్డర్ (ఒక సంవత్సరం), మెకానిక్ ఆటో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ (ఒక సంవత్సరం), లాట్ టెక్నీషియన్ స్మార్ట్ అగ్రికల్చర్– (ఒక సంవత్సరం) కోర్సులు కలవని, వెబ్ సైట్ https://iti.telangana. gov.in ద్వారా దరఖాస్తు చేసుకోగలరు, ఆన్ లైన్ అప్లై చేయుటకు చివరి తేదీ:21–06–2025, 100/– రూపాయలు అప్లికేషన్ ఫీజు ఆన్లైన్ పేమెంట్ చెల్లించి, సకాలంలో అప్లై చేసుకుని ఇట్టి అవకాశాలను వినియోగించుకోగలరని కరీంనగర్ ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ కె అశోక్ కుమార్ తెలిపారు.





## రెవెన్యూ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం

**సీరోల్, జూన్ 03(పిసిడబ్ల్యూ న్యూస్):** భూభారతి చట్టం రెవెన్యూ సదస్సులు భాగంగా సిరోలు మండల గ్రామపంచాయతీ పరిధిలో ఎంపీ యూపీఎస్సీలో స్కూల్లో తెలంగాణ భూభారతి (భూమి హక్కుల) చట్టం 2025 రెవెన్యూ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో రైతుల ద్వారా 88 దరఖాస్తులు రావడం జరిగిందనిమండల తాసిల్దార్ పున్నం చందర్ తెలిపారు. గిరదవార్లు ,శ్రావణి , సుమతి, జూనియర్ సహాయకులు కార్యాలయ సిబ్బంది,సీరోల్ గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

- 8 మంది పై కేసు నమోదు: ఎస్ఐ శ్రావణ్ కుమార్



**చిట్యాల,జూన్ 03(పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోఎటువంటి అను మతి పత్రాలు లేని కాల్వపల్లి, అందుకు తండా, నేరేడుపల్లి గ్రామాలకు చెందిన ఎనిమిది ఇసుక ట్రాక్టర్ల డ్రైవర్ల పై కేసు నమోదు చేసి ఎమ్మార్వో గారి ముందు ఉంచగా, ఎమ్మార్వో వాటిపై జరిమానా విధించిన తర్వాత వాటిని వదిలివేయడం జరిగింది ఇకముందు ఎవరైనా అనుమతి పత్రాలు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని చిట్యాల ఎస్సై శ్రవణ్ కుమార్ తెలిపారు అలాగే మైనర్ డ్రైవింగ్ చేస్తే ఓనర్ పై కూడా కేసు నమోదు చేస్తామని, వాహనాలకు తప్పకుండా నంబర్ ప్లేట్లు ఉండాలని డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని తెలిపారు

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ హన్మకొండ జిల్లా అధ్యక్షునిగా బొచ్చు చందర్



**హనుమకొండ,జూన్ 03(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ హన్మకొండ జిల్లా అధ్యక్షునిగా పరకాలకు చెందిన బొచ్చు చందర్ ను నియమించిన తెలిపారు. మంగళవారం హనుమకొండ ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి కి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కి, టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య కి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డికి, రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ రెడ్డి కి, కాంగ్రెస్ సేవాదళ్ సీనియర్ నాయకులు దాడబోయిన మీరస్వామి కి బొచ్చు చందర్ కృతజ్ఞతలు తెలిపారు ఈ సమావేశంలో పాలకుర్తి శ్రీనివాస్, నిట్టె బాలరాజు, చిన్నాల గోనెల్ పాల్గొన్నారు.



## హుజురాబాద్‌లో 100 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

**హుజురాబాద్,జూన్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** నివాసయోగ్యమైన, స్థిరమైన, పర్యావరణ అనుకూల నగరాలుగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో హుజూరాబాద్ పురపాలక సంఘం చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగామంగళ వారం పట్టణంలోని 23వ వార్డులో గల బుడిగజంగాల కాలనీలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా, కాలనీలోని పెద్ద మోరిలో గత కొన్ని సంవత్సరాలుగా పేరుకుపోయిన పూడిక, మట్టిని తొలగించడానికి కమిషనర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. జేసీబీ సాయంతో ఈ పనులను చేపట్టారు.ఈ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో పురపాలక సంఘ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, జూనియర్ సహాయకులు, వార్డు అధికారులు, శానిటరీ జవాన్లు, మెప్మా ఆర్పీలు, ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా బుడిగజంగాల కాలనీలో పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుపడతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## గాయపడిన వ్యక్తినీ పరామర్శించిన మండల బిజెపి నేతలు



**బయ్యారం,జూన్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** బయ్యారం మండలం నామాలపాడు గ్రామపంచాయతీ పరిధి రాయకుంట గ్రామానికి చెందిన చెన్నబోయిన మల్లయ్య పొలం పనుల నిమిత్తం పొలం దగ్గరికి వెళ్ళగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడడంతో ఆయన తలకి,చేయికి బలమైన గాయాలు అవటంతో మండల బిజెపి పార్టీ నాయకులు ఆయనను పరామర్శించి ఆ కుటుంబా నికి మనోధైర్యం కల్పించి పండ్లు అందించారు.ఈ పరామర్శలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు నాయినీ శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శిలు తుమ్మల శ్రీనివాసరావు, ఉకే రామ్మూర్తి, కోశాధికారి దాసరి క్రాంతి కుమార్, చీమల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హరీష్ రావు జన్మదిన వేడుకలు

- పటాన్చెరు ఏరియా ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు
- పాల్గొన్న బిఆర్ఎస్ యువనాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని పటాన్చెరు టౌన్ ఏరియా ఆసుపత్రిలో ప్రత్యేక సేవా కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంలో కేక్ కట్ చేసి, రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, పటాన్చెరు కోఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రిలో చేరిన రోగులందరికీ పండ్లు అందజేయడంతో హర్షం వ్యక్తం చేశారు.ప్రముఖ ప్రజాప్రతినిధి హరీష్ జన్మదినాన్ని ఇలా సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం వల్ల సమాజానికి సేవ చేయాలనే సందేశం ఇచ్చినట్లు అవుతుంది అని నిర్వాహకులు తెలిపారు. బాల్ రెడ్డి సోమిరెడ్డి, తింటా అంజయ్య యాదవ్, జిన్నారం వెంకటేష్ గౌడ్, శ్రీధర్ చారి, మండల ప్రెసిడెంట్లు సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ కమిటీ సభ్యులు వార్డు మెంబర్లు తెలంగాణ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు





# పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధుల నివారణ సాధ్యం

- దోమల నివారణ కోసం ఈనెల 25 వరకు కార్యాచరణ
- కార్యక్రమాన్ని ప్రారంభించిన కాప్రా సర్కిల్ డిసి జగన్





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,జూన్ 3,(పిసిడబ్ల్యూ న్యూస్):**వన్ డే వన్ వార్డు కార్యక్రమంలో భాగంగా దోమల నిర్మూలన కోసం ఈనెల 25వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేయాలని కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ సూచించారు. మంగళవారం కాప్రా సర్కిల్ పరిధిలోని గాంధీ కాలనీలో దోమల నివారణ కార్యాచరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు శానిటేషన్, ఎంటమాలజీ విభాగాల కార్మికులకు పలు సూచనలు చేసారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో దోమల నిర్మూలన మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ నూతన కార్యాచరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని సర్కిల్ డిసి జగన్, కాప్రా డివిజన్ కార్పొరేటర్ శివమణి స్వర్ణరాజు, శానిటేషన్ ఎస్ఎస్ సుదర్శన్, ఎంటమాలజీ ఏఈ రమేష్ లు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా గాంధీనగర్ లోని పలు ఇండ్లలో నీటి నిల్వలను పరిశీలించి సేకరించిన లార్వాపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. లార్వా ద్వారా అభివృద్ధి చెందే దోమ వల్ల డెంగ్యూ, మలేరియా వ్యాపిస్తాయని, వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలపై అవగాహన కల్పించారు.ఎంటమాలజీ ఇన్ సెట్ కలెక్టర్లు, సిబ్బంది, శానిటేషన్ జవాన్లు, ఎస్ఎఫ్ఏలు, కార్మికులు, తదితరులు పాల్గొని వన్ డే వన్ వార్డు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పటాన్‌చెరులో హరీష్ రావు జన్మదిన వేడుకలు

- పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ మాజీ మంత్రివర్యులు మరియు సిద్దిపేట శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ తన్నీరు హరీష్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని, పటాన్‌చెరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో కేక్ కటింగ్ మరియు పండ్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్, బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ, హరీష్ రావు రాష్ట్ర అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమైనవని, ఆయన చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి స్పష్టంగా కనిపిస్తాయన్నారు. ఆయన జన్మదినాన్ని ప్రతి సంవత్సరం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా జరుపుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ భవన్ వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను జీహెచ్ఎంసీ అధికారులు తొలగించిన ఘటనపై ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇది ప్రజల్లో తీవ్ర విమర్శలకు దారితీస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్లు కొలన్ బాల్ రెడ్డి, సోమిరెడ్డి, జిన్నారం వెంకటేష్ గౌడ్, తొంటే అంజయ్య, శ్రీధర్ చారి, రాములు గౌడ్, నాయికోటి రాజేష్, మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, హరీష్ రావు అభిమానులు, MDR యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పాపులారిటీ కోసం ప్రణవ్‌పై తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదు

- మినీ స్టేడియం విషయంలో మినిమం నాలెడ్జి లేకుండా మాట్లాడటం సరికాదు: గాలిబ్ నరేష్



**హుజురాబాద్,జూన్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్థానిక హైస్కూల్ మైదానంలో మినీ స్టేడియం నిర్మాణానికి సంబంధించి జరుగుతున్న పరిణామాలపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాలిబ్ నరేష్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పాపులారిటీ కోసం ప్రణవ్ గారిపై తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. మినీ స్టేడియం విషయంలో కనీస అవగాహన లేకుండా మాట్లాడటం సరికాదన్నారు.రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి, యూనివర్సిటీ స్థాయి క్రీడాకారులను తయారు చేయడంలో, మిలిటరీ, పోలీస్ ఉద్యోగార్థులకు, పిల్లలకు, పెద్దలకు శారీరక ఫిట్‌నెస్ కోసం, సామాన్య ప్రజల మానసిక ఉల్లాసం కోసం హుజురాబాద్ హైస్కూల్ మైదానం ఎంతో అనుకూలంగా ఉందని గాలిబ్ నరేష్ గుర్తు చేశారు. అయితే, మినీ స్టేడియం పేరుతో గ్రౌండ్‌కు ఉన్న అస్తిత్వాన్ని దెబ్బతీసే చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించారని ఆయన పేర్కొన్నారు. వాకింగ్ ట్రాక్ కోసం వాకర్స్ అసోసియేషన్ వారు ప్రణవ్ గారిని కోరగా, ఆయన ప్రత్యేక అభివృద్ధి నిధుల నుండి వాకింగ్ ట్రాక్ మరియు గేట్లను మంజూరు చేయించి నిర్మించుటకు సదరు కాంట్రాక్టర్‌తో కలిసి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం మనందరికీ గర్వకారణమని నరేష్ అన్నారు. అజ్ఞానంతో, మూర?ంగా హెూదా గురించి మాట్లాడటం తగదని ఆయన హితవు పలికారు.కేసీ క్యాంపులో నిర్మించ తలపెట్టిన మినీ స్టేడియంను రాజకీయాలకు వాడుకొని, ఈ మైదానంలో పనులు ఎందుకు చేపట్టారో అందరికీ తెలుసని గాలిబ్ నరేష్ ఆరోపించారు. వివిధ రాజకీయ పార్టీలకు చెందినవారు సైతం హైస్కూల్ మైదానాన్ని అభివృద్ధి చేయాలని కోరగానే, రాజకీయాలకు అతీతంగా స్పందించి మంజూరు చేయించి అభివృద్ధి చేస్తున్న ప్రణవ్ గారిపై పాపులారిటీ కోసం బురదజల్లే ప్రయత్నం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని గాలిబ్ నరేష్ హెచ్చరించారు.

# సనా ఐరన్ వర్క్ షాప్ ప్రారంభించిన ప్రొప్రైటర్ మహమ్మద్ సనా జాఫర్ ఖాన్





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, జూన్ 3,(పిసిడబ్ల్యూ న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి నుండి చర్లపల్లి వెళ్లే రహదారి పక్కన సన ఐరన్ వర్క్ షాప్ ను ప్రొప్రైటర్ మహమ్మద్ సనా జాఫర్ ఖాన్ కుటుంబ సమేతంగా నూతనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాస్ట్ ఐరన్ స్క్రాప్ ట్రేడింగ్ మిగిలిపోయిన లేదా విస్మరించబడిన కాస్ట్ ఐరన్ పదార్థాలను కొనుగోలు చేయడం మరియు అమ్మడం. ఈ పదార్థాలను రీసైకిల్ చేసి, కాస్టింగ్ మరియు మెటల్ ఉత్పత్తితో సహా వివిధ తయారీ ప్రక్రియలలో ఉపయోగిస్తారని పేర్కొన్నారు.ఇక్కడ మరింత వివరణాత్మక పరిశీలన ఉంది.కాస్ట్ ఐరన్ స్క్రాప్ అంటే అసలు రూపంలో ఇకపై ఉపయోగించలేని పదార్థం. ఇది కాస్ట్ ఐరన్ ఉత్పత్తుల అవశేషాలు, తయారీ ప్రక్రియల నుండి వచ్చే వ్యర్థాలు లేదా విస్మరించబడిన వస్తువులు కావచ్చని తెలిపారు.కాస్ట్ ఐరన్ స్క్రాప్ అనేది రీసైక్లింగ్ పరిశ్రమలో విలువైన వనరు. దీనిని కరిగించి కొత్త ఉత్పత్తులుగా సంస్కరించవచ్చు, శక్తిని ఆదా చేయవచ్చు మరియు పల్లపు వ్యర్థాలను తగ్గించవచ్చు.తారాగణం ఇనుము స్క్రాప్ కొత్త తారాగణం ఇనుము ఉత్పత్తులను రూపొందించడానికి ముడి పదార్థాన్ని అందించడానికి కాస్టింగ్ కోసం ఫీడ్‌స్టాక్‌గా ఉపయోగించబడుతుందని అన్నారు.కొత్త పదార్థాలను ఉపయోగించడం కంటే స్క్రాప్ మెటీరియల్‌లను ఉపయోగించడం తరచుగా ఖర్చుతో కూడుకున్నది, ఇది తయారీదారులకు ఆకర్షణీయమైన ఎంపికగా మారుతుందని తెలియజేశారు.

# మా నియోజక వర్గం పరిధిలోని డివిజన్ల అభివృద్ధికి నిధులకు కేటాయించండి

- జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్‌తో సమావేశమైన ఎమ్మెల్యే జిఎంఆర్.
- వివిధ అభివృద్ధి పనులపై చర్చ..





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** బల్దియా పరిధిలోని భారతి నగర్, పటాన్చెరు, రామచంద్రపురం డివిజన్ల పరిధిలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలలో మౌలిక వసతులు, అభివృద్ధి, జి హెచ్ ఎమ్ సి వాహనాల పనులు చేపట్టేందుకు నిధులు కేటాయించాలని. నూతన పారిశుద్ధ్య వివిధ పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు సహకారం అందించాలని శేర్లింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ ను పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు.ఈ క్రమంలో మంగళవారం శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి కార్యాలయంలో జోనల్ కమిషనర్ హేమంత్ తో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మూడు డివిజన్ల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు, పెండింగ్ పనులపై చర్చించారు. పారిశుద్ధ విభాగంలో దీర్ఘకాలంగా సెలవులో ఉన్న ఉద్యోగులు,చనిపోయిన వారి స్థానాల్లో నూతన ఉద్యోగులను నియమించాలని కోరారు. పటాన్చెరు డివిజన్ పరిధిలో నిర్మిస్తున్న ఆడిటోరియం, కమ్యూనిటీ హాల్స్, వార్డ్ ఆఫీస్ నిర్మాణ పనులు చాలా రోజులుగా నిలిచిపోయాయని. వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆడిటోరియం,కమ్యూనిటీ హాల్స్ నిర్మాణ పూర్తయితే ప్రభుత్వ ప్రైవేటు కార్యక్రమాలకు ఆధునిక వసతులతో కూడిన భవనం అందుబాటులోకి వస్తుందని తెలిపారు.పారిశుద్ధ్య విభాగంలో వాహనాల కొరత మూలంగా చెత్త సేకరణ ఇబ్బందిగా మారుతోందని. వెంటనే నూతన వాహనాలతో పాటు మినీ టిప్పర్లు, నిచ్చెనలతో కూడిన వాహనాలను కేటాయించాలని కోరారు.ఇందుకు సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ హేమంత్ అతి త్వరలో సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ సురేష్, ఎస్ ఈ శంకర్ నాయక్, డి ఈ నరేందర్, దేవేందర్, ఏఈ శివ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యల పరిష్కారానికి ఏఐఎస్ఎఫ్ డిమాండ్

- ఖాళీ టీచర్ పోస్టులు భర్తీ చేయాలని వినతి



**హుజురాబాద్,జూన్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) హుజురాబాద్ మండల సమితి డిమాండ్ చేసింది. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా మంగళవారం మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ మధుకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు దొమ్మాటి వేణుగోపాల్, రాంపెల్లి రోహిత్ మాట్లాడుతూ.. హుజురాబాద్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పాఠశాలలు ప్రారంభమయ్యే లోపే పరిశుభ్రమైన పరిసరాలు, గదుల్లో విద్యుత్, బాత్‌రూమ్‌ల మరమ్మతులు, శుభ్రమైన వంట గదులు, మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎంఈఓ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు గణేష్, వెంకటేష్, రాహుల్ పాల్గొన్నారు

# సైదాపూర్ ట్రైనింగ్ ఎస్సై భార్గవ్‌పై హత్యాయత్నం, అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- టిపిసిసి ఎస్సీ డిపార్ట్‌మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇన్‌చార్జి తిప్పారపు సంపత్



**హుజురాబాద్,జూన్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):**సమాజంలో పోలీసులంటే గౌరవం ఉండాలి కానీ భయం ఉండకూడదు అని టి పి సి సి ఎస్సీ డిపార్ట్‌మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇన్‌చార్జి తిప్పారపు సంపత్ అన్నారు. సైదాపూర్ ట్రైనింగ్ ఎస్సై భార్గవ్ చేసిన అకృత్యాలపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళ వారం హుజురాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తిప్పారపు సంపత్ మాట్లాడుతూ, గత 20 రోజుల కిందట సైదాపూర్ ట్రైనింగ్ ఎస్సై భార్గవ్ ఒక దళితుడిని చితకబాదిన విషయంపై అనేక సాక్ష్యాలు జతచేస్తూ ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఈరోజు ఎస్సై భార్గవ్ బాధితుడు మహేందర్‌ను కొడుతున్న వీడియోను విడుదల చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు."ఎస్సై భార్గవ్ ఒక నియంతలా, ఒక సైకోలా ప్రవర్తిస్తూ, ఇష్టం వచ్చిన బూతులు తిడుతూ బాధితుడు మహేందర్‌ను ఎలా చితకబాకుతున్నారో మీరే చూడండి" అని సంపత్ ప్రెస్‌కు రిలీజ్ చేసిన వీడియో గురించి వివరించారు. ఎస్సై భార్గవ్‌కు కొట్టే హక్కు ఏ రాజ్యాంగంలో, ఏ చట్టంలో ఉందని ఆయన సూటిగా ప్రశ్నించారు. అసలు ఎస్సై భార్గవ్‌కు రాజ్యాంగం మీద గాని, చట్టం మీద గాని ఎలాంటి గౌరవం, అవగాహన లేదని, ఇలాంటి వ్యక్తులు పోలీసు వ్యవస్థలో ఉండటం ఆ వ్యవస్థకే మచ్చ తెస్తుందని ఆయన స్పష్టం చేశారు.ఎస్సై భార్గవ్ పై హత్యాయత్నం కేసు, అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పోలీస్ అధికారులను సంపత్ కోరారు. పోలీసు వ్యవస్థపై గౌరవం ఉంది కాబట్టి దళితులు ఇప్పటి వరకు ఎలాంటి ఉద్యమాలు చేయడం లేదని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై భార్గవ్, కానిస్టేబుల్స్ ఆకాష్ రెడ్డి, రవికుమార్‌లపై సస్పెన్షన్ వేటు వేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# అర్హులకు ఇళ్లు ఇవ్వాలన్నదే సర్కార్ సంకల్పం...

- లబ్ధిదారుల ఎంపికలో పైరవీలకు తావు లేదు
- 610 మందికి ఇళ్ల మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి...





**మానకొండూర్,జులై 03(పీసీడబ్ల్యూ న్యూస్):**అర్హులైన పేదలకు ఇళ్లు మంజూరు చేయాలన్న సంకల్పంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. మానకొండూర్ మండల కేంద్రంలోని కేఎస్సార్ ఫంక్షన్ హాల్ లో వివిధ గ్రామాలకు చెందిన 610 మంది లబ్ధిదారులకు ఆయన ఇళ్ల మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగానే లబ్ధిదారుల ఎంపిక జరిగిందని, ఈ విషయంలో ఎలాంటి పైరవీలకు తావు లేదని చెప్పారు. ఇళ్ల మంజూరు ప్రక్రియ ఏటేటా జరుగుతుందని, ఈ దఫా రాని వాళ్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులకు మరో దఫాలో తప్పకుండా న్యాయం జరుగుతుందన్నారు. పేదలకు గూడు కల్పించడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విమర్శించారు. పేదలపట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే పదేళ్ల పాలనలో ఒక్క ఇల్లు ఎందుకు కట్టించి ఇవ్వలేకపోయారని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాలనలో చేయలేని పనిని కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తున్నదని ఆయన చెప్పారు. ఇది జీర్ణించుకోలేకనే బీఆర్ఎస్ నాయకులు ఇందిరమ్మ ఇళ్ల పథకంపై తప్పుడు ప్రచారం సాగిస్తూ నిరుపేదల్లో గందరగోళం సృష్టిస్తున్నారని ఆయన విమర్శించారు.ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలకు పూనుకోవాలని, మూడు నెలల్లోగా నిర్మాణాలు చేపట్టని వారి ఇళ్లను రద్దు చేసి మిగితా వారికి ఇస్తామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వరలక్ష్మి, తహసిల్దార్ విజయ్ కుమార్, హౌసింగ్ ఏఈ దుర్గం మహేశ్, మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, దూలం దేవేంద్ర, కోండ్ర సురేశ్,కోండ్ర అశోక్, ఇర్ఫాన్, కొత్తకొండ శంకర్, మడుపు ప్రేమ్ కుమార్, వాల అంజిత్ రావు, గొల్లెన కొమురయ్య, సాయిరి దేవయ్య, సుధగోని తిరుపతి, బోళ్ల మురళీధర్, నరేశ్, మహమూద్, అజహర్, కవిత, వందన, లక్ష్మారెడ్డి, చిరంజీవి, ఎన్.బాపురావు, కనకం కుమార్, మహేందర్, మీస సత్యనారాయణ, ముక్కెర సతీష్, బుర్ర శ్రీధర్, సహదేవ్, అంజయ్య, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, రామగిరి సంతోష్, నాగిశెట్టి రాజయ్య, తోట శ్రీనివాస్, బాకారపు రమేశ్, జీడీ శ్యామ్, వరహాల చారి తదితరులు పాల్గొన్నారు.

# హజరత్ గరీబ్ షా వలి 105వ ఉర్సు ఉత్సవాలు

- ఎకె ఫౌండేషన్ చైర్మన్‌కు ఆహ్వానం

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిన్నారం మండలం ఇస్లాంపూర్ గ్రామం లో గల హజరత్ గరీబ్ షా వలి దర్గా ఈ నెల 13,14 తేదీ న జరగబోయే ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ సభ్యులు షేక్ అబ్దుల్ ఘని టీపీసీసీ సెక్రెటరీ, ఏకే ఫౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖదీర్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఉర్సు ఉత్సవ ఆహ్వానం పత్రికను వారు అందించారు.



# 'నాణ్యమైన విత్తనం -రైతన్నకు నేస్తం' కార్యక్రమంలో రైతన్నకు విత్తన పంపిణీ

- కె.వి.కె శాస్త్రవేత్త క్రాంతి కుమార్



**బయ్యారం, జూన్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):**పంటల సాగులో నాణ్యమైన విత్తనం యొక్క పాత్రను గుర్తించి, జయశంకర్ వ్యవసాయ వర్సిటీ( ఖరీఫ్) వానాకాలం నాణ్యమైన విత్తనం -రైతన్నకు నేస్తం'అనే ఒక వినూత్న కార్యక్రమం చేపట్టిందని మండల వ్యవసాయ అధికారి రాంజి తెలిపారు.ఈ సందర్భంగా ప్రతి రెవిన్యూ గ్రామంలో ముగ్గురు రైతులకు వ్యవసాయ పరిశోధన ద్వారా ఉత్పత్తి చేయబడిన నాణ్యమైన విత్తనాలను సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు, పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాల్యాల కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త బి.క్రాంతి కుమార్ పాల్గొనీ మాట్లాడుతూ రైతులతో ఈ నాణ్యమైన విత్తనాన్ని సాగు చేసిన తదుపరి పంట ద్వారా ఉత్పత్తి అయిన విత్తనాన్ని తోటి రైతులకు తక్కువ ధరకు అందచేయాలని అన్నారు.ఎంపిక చేయబడిన రైతులకు విత్తన ఉత్పత్తి పై వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా సలహాలు, సూచనలు చేశారు.ఈ పథకం ద్వారా రానున్న రెండు మూడు సంవత్సరాలలో ప్రతి గ్రామాన విత్తన స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా తెలంగాణ రాష్ట్రము విత్తన భద్రతలో మిగతా రాష్ట్రాలకు ఆదర్శ%శీ%గా నిలవాలన్నదే ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు ఎగరేసిన జాతీయ పతాకాన్ని అవనతం చెయ్యని నాయకులు



**బయ్యారం, జూన్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలో రామాలయం సమీపంలో ఇల్లందు-మహబూబాబాద్ ప్రధాన రహదారి పక్కన ఉన్న ఇందిరా గాంధీ విగ్రహం వద్ద అధికార పార్టీ నాయకులు జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను సోమవారం ఎగురవేసి, జెండాను సాయంత్రం అవనతం చెయ్యడం మరిచి పోయారు.మంగళవారం వరకు ఎగరు వేసిన జాతీయ జెండాను రెండు రోజులైన అవనతం చెయ్యకుండా నిర్లక్ష్యం చేశారు.మంగళవారం కూడా నాయకులు అటువైపు చూడకుపోవడం కొసమెరుపు. అటుగా వెళు తున్న జనం.. అధికార పార్టీ కాంగ్రెస్ నాయకుల పట్ల, అసహనం వ్యక్తం చేస్తూ చర్చించుకుంటున్నారు.ఆవిర్భావ దినోత్సవం రోజు మండల కాంగ్రెస్ నాయకులు ఎగురవేసిన జెండా ఎందుకు అవనతం చెయ్యలేక పోయారని అంత మాత్రం దానికి జాతీయ జెండాను ఆవిష్కరణ చెయ్యడం ఎందుకని జనాలు మాట్లాడుకుంటున్నారు. ఇప్పటికైనా నాయకులు జాతీయ జెండాను గౌరవించి అవనతం చెయ్యాలనీ పలువురు కోరుతున్నారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతున్న పేదవాడి సొంతింటి కల...

- యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు...



**జమ్మికుంట,జూన్03(పీసీడబ్ల్యూ న్యూస్):** జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు మరియు కాంగ్రెస్ గ్రామ కమిటీ నాయకులు లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీ ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా పర్లపల్లి నాగరాజు మాట్లాడుతూబీ ప్రజా పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంతో, మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ ఆధ్వర్యంలో, ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు దశాబ్ద కాలం తర్వాత తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వమే అందజేయడం జరిగింది అని అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఈ హుజురాబాద్ నియోజకవర్గానికి ఇవ్వలేదని ఏద్దెవా చేశారు. నేడు ప్రజా ప్రభుత్వం ప్రజా పాలనలో అన్ని వర్గాలకు సంబంధించిన అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి న్యాయం జరుగుతుందని, ఇతర పార్టీల నాయకులు చేసేటువంటి తప్పుడు ప్ర చారాలను ప్రజలు నమ్మవద్దని,అర్హులైన ప్రతి ఒక్కరికి రెండో విడతలో న్యాయం జరుగుతుందని తెలియజేశారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు ప్రజల ఆశీర్వాదాలు ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు ఓరుగంటి రవీందర్ రావు ఉపాధ్యక్షులు బోలవేనా శంకర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేల్పుల ప్రశాంత్, ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ గుర్రపు సంపత్ రెడ్డి, వేల్పుల మేఘన, పర్లపెల్లి స్వప్న తదితరులు పాల్గొనడం జరిగింది.





# బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు

- అధ్యక్షులు అల్లం రవీందర్

**భూపాలపల్లి జిల్లా, జూన్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ వరంగల్ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి గండ్ర జ్యోతి గారి జన్మదిన వేడుకలు జరపడం జరిగింది. అలాగే మాజీ మంత్రి శ్రీ తన్నీరు హరీష్ రావు గారి జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్ గారి ఆధ్వర్యంలో వేడుకలు జరపడం జరిగింది ఈ కార్యక్రమంలో చిట్యాల బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్, పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి మడికొండ రవీందర్ రావు,మండల నాయకులు జంబుల తిరుపతి,బుర్ర శ్రీధర్,చిలుముల రమణాచారి, దామెర రాజు,మద్రి నరేష్, క్యాతం రమేష్, తాటిపల్లి శీను, ముసాపూర్ రవి పాల్గొన్నారు.

# గురిమెళ్ళ,వెంకటాపురంలో భూ భారతి సదస్సులు

- తహశీల్దార్ నాగరాజు



**బయ్యారం, జూన్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలోని గురిమెళ్ళ, వెంకటాపురం రెవిన్యూ గ్రామాలలో భూ భారతి చట్టం పై రెవెన్యూ సదస్సు మంగళవారం మండల తహసిల్దార్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని రైతులు తమ భూ సమస్యలపై ఫిర్యాదులను అందజేసినట్లు తెలిపారు. గురిమల్ల రెవెన్యూ గ్రామం నుండి 42 రైతులు సాదా బైనమా, వారసత్వము, గతంలో పట్టా చేయాలని పెట్టుకున్న దరఖాస్తులను పరిశీలించి భూమి హక్కు పత్రం కల్పించాలని దరఖాస్తులను అందించారని తెలిపారు. వెంకటాపురం రెవెన్యూ గ్రామం నుండి 9 దరఖాస్తులు అందిన ట్లు తెలిపారు.ఈ రెవెన్యూ సదస్సులో ఆర్.ఐ సందీప్,సిబ్బంది వెంకన్న, రైతులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కి అందజేసిన వినతి

**కరీంనగర్ టౌన్, జూన్ 03(పిసిడబ్ల్యూ న్యూస్):** బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగినది, ఈనెల 07 నుండి మూడు రోజుల జరుపుకునే బక్రీద్ పండుగను పురస్కరించుకొని నగరం మరియు జిల్లాలోని మూడు మున్సిపల్ లను, 14 మండలాల పరిధిలోని మస్జిద్, ఈద్గా, ఖబ్రస్థాన్ లను శానిటేషన్, వాటర్, కరెంట్ సౌకర్యం మరియు పరిసర ప్రాతలను పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని, పశువులని ఖుర్బానీ ఇచ్చి నాకా వాటి కళాబేరాలు తరలించడానికి ట్రాక్టర్ సౌకర్యం, పోలీస్ బందోబస్తును, పశువులను సంత నుండి తీసుకోని వచ్చేటప్పుడు చెక్ పోస్టుల వద్ద వెటర్నరీ డాక్టర్ నుండి సర్టిఫికెట్ కావాలని కొందరు అసౌకర్యాలకు గురి చేస్తున్నారన్నారు, ఇంకా కొన్ని సౌకర్యాలు కల్పించడానికి జిల్లా ముస్లిమ్స్ ల పక్షాన తద్వారా జిల్లా కాంగ్రెస్ మైనారిటీ డిపార్ట్మెంట్ ద్వారా తమరికి విన్నపమని వినతి పత్రంలో పేర్కొన్నారు, జిల్లా కలెక్టర్ ను కలసిన వారిలో కాంగ్రెస్ మైనారిటీ నాయకులు సమద్ నవాబ్, నేహాల్, అహ్మద్, అబ్దుల్ రహేమాన్, మొహమ్మద్ కలిమోద్దీన్, ఫిరోజ్, ఆరిఫ్ ఖాన్, గౌస్ భాయ్, హనీఫ్, జాఫర్, తదితరులు ఉన్నారు.







## తొర్రూరు మున్సిపల్ కార్యాలయంలో నూతన వాహనాల ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే

**తొర్రూరు ప్రతినిధి,జూన్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ వాహనాల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నూతన వాహనాలను పచ్చజెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. తొర్రూరు పట్టణం శుభ్రంగా, అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు మున్సిపల్ వాహనాల కొత్త సదుపాయం ఎంతో అవసరం. ప్రభుత్వ సహకారంతో మున్సిపల్ కార్యాలయానికి అందిన ఈ వాహనాలు ప్రత్యేకించి చెత్తను తొలగించేందుకు వాహనాలు, వాటర్ ట్యాంకర్లు, ఇతర ఉపయుక్త వాహనాలు పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలను అందించేందుకు తోడ్పడతాయి అని అన్నారు. తొర్రూరుపట్టణంలోని పారిశుద్ధ్య పరిరక్షణ, డ్రైనేజ్ నిర్వహణ, తాగునీటి సరఫరా వంటి అంశాల్లో ఇవి కీలక పాత్ర పోషించనున్నాయి. ప్రజలకు మెరుగైన సేవలందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం మున్సిపల్ వ్యవస్థను శక్తివంతం చేస్తోంది. అలాగే, మున్సిపల్ సిబ్బంది సమర్థంగా పనిచేస్తే పట్టణ వాతావరణం శుభ్రంగా, ఆరోగ్యంగా మారుతుంది. ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా సహకరించాలని నేను కోరుతున్నాను.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, పట్టణ నాయకులు, అధికారులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు..

## సోలార్ లైట్లు ఏర్పాటు

**చిట్యాల, జూన్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలం. నవాబుపేట గ్రామానికి కేంద్ర ప్రభుత్వ నిదుల తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకారం తో నవాబుపేట గ్రామానికి 5 సోలార్ లైట్స్ మంజూరు చేయడం జరిగింది అందులో భాగంగా పెద్దమ్మ తల్లీ గుడి వద్ద సోలార్ లైట్స్ పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ సాయి సుధ రత్నాకర్ రెడ్డి ముదిరాజ్ సంఘము అధ్యక్షులు సాదా రాజేష్, మోతుకూరి సంతోష్, మోతుకూరి రంజిత్, మోతుకూరి సమ్మయ్య, చెక్క రవి చెక్క నర్సయ్య చెక్క విజేందర్, బోడ శ్రీను దానవేణి సాంబయ్య దానవేణి రవి ముదిరాజ్ బంద్దు మిత్రులు పాల్గొన్నారు.



# పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు

**• పార్టీలకు అతీతంగా లబ్దిదారులకు ఇందిరమ్మ ఇల్ల పంపిణీ • ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు • పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేసిన ఎమ్మెల్యే నాగరాజు • ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలి**





**హన్మకొండ, జూన్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న పేద ప్రజల సొంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం హసన్పర్తి మండల పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల సుమారు 200 లబ్ధిదారులకు నేడు ఎర్రగట్టు గుట్ట KLN ఫంక్షన్ హాల్ నందు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం వ్యవసాయ శాఖ తరుపున రైతులకు నాణ్యమైన విత్తనాల ప్యాకెట్లను ఎమ్మెల్యే నాగరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ..పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు అని తాము ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. నిర్ణీత సమయం, ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం ఇల్లు నిర్మించుకొని సహాయం పొందాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసే సమయంలో ఏదో ఒక సారి మీ ఇంటికి వస్తానని, ఒక తోబుట్టువు వలె అండగా ఉంటానని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని, 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం చేసుకోవాలని స్పష్టం చేశారు. 4 దశలో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయలు, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని తెలిపారు. రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రాష్ట్రాన్ని అభివృద్ధిలో తీసుకెళ్తున్నారని, గత ప్రభుత్వం పెట్టిన ఒక్క పథకాన్ని కూడా రద్దు చేయకుండా వాటిని కొనసాగిస్తూ.. నూతన పథకాలను అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కు సిలిండర్, 10 లక్షల ఆరోగ్య శ్రీ, నూతన రేషన్ కార్డులు, సన్నం బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులకు ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. గురుకులాల్లో ఒకే రకమైన భోజనం అందించాలని కామన్ డైట్ ప్రోగ్రాం అమలు చేస్తున్నామని.. గురుకులాల్లో డైట్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెంచడం జరిగిందని తెలిపారు. గత పది సంవత్సరాలుగా వర్ధన్నపేట నియోజకవర్గంలోని ప్రజలు ఎంతగానో ఇండ్ల కోసం ఎదురు చూశారని.. కానీ ప్రజాప్రభుత్వం వచ్చిన 15 నెలల్లోనే ఇండ్ల పత్రాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఇండ్ల మంజూరు పత్రాలను అందుకుంటున్న ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలియచేశారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునేందుకు మహిళా సంఘాల ద్వారా అప్పు ఇప్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. లబ్ధిదారుల్లో ఎవరికైనా బ్యాంకు ఖాతాలు లేనట్లయితే తన సొంత ఖర్చులతో బ్యాంకు ఖాతాను తీసి ఇచ్చే విధంగా తోడ్పాటున అందిస్తానని పేర్కొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల చెందిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలనుకుంటున్న లబ్ధిదారులకు ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అభినందనలు తెలిపారు.అలాగే లబ్ధిదారులు ఎవరు ఎవరి కాళ్ళు మొగాల్సిన అవసరం లేదు ఏ ప్రభుత్వం ఏర్పడ్డ ప్రజల సంక్షేమం కోసం పనిచేయాల్సిన బాధ్యత వారి పైన ఉంటుంది కాబట్టి అమ్మలు అక్కలు అన్నలు ఎవరు కూడా ఎవరి కాళ్లు మొక్కకూడదని సీఎం రేవంత్ రెడ్డి గారిని ప్రభుత్వాన్ని నిండు మనసుతో ఆడబిడ్డలందరూ ఆశీర్వదించాలని నాగరాజు గారు కోరారు.గత ప్రభుత్వంలో హయాంలో పోలీస్ ఉద్యోగానికి ఎంపిక అయినా కూడా కొన్ని అనివార్య కారణాలవల్ల పోలీస్ శాఖ వారు తిరస్కరించగా గౌరవ సీఎం రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లి ప్రత్యేక జీవో తీసుకొచ్చే విధంగా కృషిచేసి గడ్డం శ్రీకాంత్ కు ఉద్యోగం వచ్చే విధంగా కృషి చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు గారిని కలిసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. గత 10 బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకున్న సొమ్ము అంతా సోషల్ మీడియాలో పెట్టి కాంగ్రెస్ పార్టీ మీద బుద్ధి జల్లే ప్రయత్నం చేస్తూ ప్రజలను మభ్యపెడుతూ నాటకాలు ఆడుతున్నారని ఆరోపించారు. ఇప్పుడు కొత్తగా లిక్కర్ రాని అలియాస్ కవిత మళ్లీ తెలంగాణలో దోచుకునేందుకు జాగృతి అని మళ్ళీ తెర మీదికి వస్తున్నారని విమర్శించారు. తస్మాత్ జాగ్రత్త తెలంగాణ ప్రజలు మీ మాటలు విని మోసపోవడానికి ఎవరు లేరు మా నాయకుడు రేవంత్ రెడ్డి గారిని విమర్శించే ముందు ఒకసారి నిన్ను నువ్వు ఆలోచించుకో కవిత గారు తస్మాత్ జాగ్రత్త నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకుంటే తెలంగాణ సమాజం మిమ్మల్ని ఎవరు క్షమించరు.., అయ్యా బిడ్డ కలిసి ఆడుతున్న నాటకాలన్నీ ప్రజలందరూ గమనిస్తున్నారు మీ పార్టీకి పుట్టగతులు లేకుండా ప్రజలు తగిన బుద్ధి చెప్పిన కూడా మీకు సిగ్గు రావడంలేదన్నారు. అలాగే మీకు ఏ సమస్య ఉన్న నా దయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య తెలియజేసే త్వరితగతన మీ సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తాను అన్నారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ జెడ్పీ సీఈఓ, డిసివో, హౌసింగ్ పీడీ, ఎంపీడీవో వివిధ శాఖల అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక

# భూభారతి నూతన రెవెన్యూ చట్టం

**• రెవెన్యూ గ్రామసభలను భూ సమస్యలు ఉన్న రైతులు,ప్రజలు వినియోగించుకోవాలి • జిల్లాలో (2) రెవెన్యూ డివిజన్లు, (18) మండలాలు, (288) రెవెన్యూ గ్రామాలు • జిల్లాలో నేటి నుండి ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు • జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**





**మహబూబాబాద్ జిల్లా, జూన్ 03(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి రెవెన్యూ చట్టం - 2025, రెవెన్యూ గ్రామసభలు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు నుండి జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు నిర్వహించి భూ సమస్యలు ఉన్న రైతుల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించడం కోసం ఈ సదస్సులను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేయనైనదనీ, జిల్లా కలెక్టర్ అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టులో భాగంగా దంతాలపల్లి మండలంలో ఇప్పటికే రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని అన్నారు.రెండు బృందాలుగా రెవెన్యూ సిబ్బందిని నియమించి ఉదయం 9 నుండి 4 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఇప్పటికే స్థానిక తహసీల్దారులు పూర్తిస్థాయిలో సంబంధిత రెవెన్యూ గ్రామాలలో ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్య పరచామని, సమాచారం అందించడం జరిగిందన్నారు.మంగళవారం ఆయన మహబూబాబాద్ మండలం సింగారం, నెల్లికుదురు మండలం, వావిలాల రెవెన్యూ గ్రామాలలో జరుగుతున్న సదస్సులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు, ప్రభుత్వం సూచించిన ప్రకారం రెవెన్యూ గ్రామసభలను పక్కాగా నిర్వహించాలని దరఖాస్తుదారులకు ముందస్తు ఫారాలను ఇవ్వాలని వారి యొక్క దరఖాస్తులను పరిశీలించి స్వీకరించాలన్నారు.సదస్సులలో ప్రత్యేక హెల్ప్ డిస్కులను ఏర్పాటు చేయాలన్నారు, వాటి ద్వారా దరఖాస్తుదారులకు తగు సూచనలు చేస్తూ దరఖాస్తులను పూరించుటకు సహకరించాలన్నారు.జిల్లా వ్యాప్తంగా ప్రతీ రోజు వచ్చిన దరఖాస్తుల స్థితిగతులను పరిశీలించి ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) కె. వీరబ్రహ్మాచారి, కురవి మండలం తిరుమలపురం, మొగిలిచర్ల, రెవెన్యూ గ్రామాలలో జరుగుతున్న సదస్సులను పరిశీలించారు,ప్రజలకు అనువైన ప్రదేశాలు గ్రామపంచాయతీ, రైతు వేదికలు, తదితర ప్రదేశాలలో ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలతో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు పక్కా ప్రణాళికతో సదస్సులు నిర్వహిస్తూ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు.

# తొర్రూరు మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ

**• నిజమైన ఇందిరమ్మ రాజ్యం అని వెల్లడించిన ఎమ్మెల్యే**








**తొర్రూరు ప్రతినిధి,జూన్ 3(పిసీడబ్ల్యూ న్యూస్):** పేద ప్రజల ఇంటి కల నెరవేరుతున్న వేళ. నాడు ఇందిరమ్మ రాజ్యంలోనే గృహాలు మంజూరయ్యాయి. 10 సంవత్సరాల అనంతరం ఇందిరమ్మ గృహాల పేరుతోనే నిరుపేద ప్రజలు సొంతింటి కలలు నెరవేర్చుకోపోతున్నారు.ప్రభుత్వం పేదల సంక్షేమానికి అంకితమై పనిచేస్తున్నదని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్పష్టం చేశారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి విశ్రాంతి అతిథి గృహంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంగళవారం పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే స్వయంగా ఇండ్ల స్థలాల పట్టాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసంగిస్తూ ఇది నిజమైన ఇందిరమ్మ రాజ్యం. ఇక్కడ ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతోంది. ఇంటి కోసం ఎదురు చూస్తున్న పేదలకు ఈ పట్టాలు వారి కలలను సాకారం చేస్తున్నాయి అని అన్నారు. తలదాచుకునే చోటు కలిగిన ప్రతి కుటుంబం సమాజంలో గౌరవంతో బతికే అవకాశం పొందుతుంది, అని పేర్కొన్నారు.అలాగే, రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఆశ్రయమైన ఇంటిని కల్పించడంలో ఎంతగానో కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఇది కేవలం పట్టా కాదు, పేదల భవిష్యత్తుకి బలమైన పునాది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం తలదాచుకునే ఇంటి కోసం భూమిని, నిర్మాణానికి ఆర్థికసహాయాన్ని అందిస్తోంది, అని వివరించారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పట్టాలు అందుకున్న లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు.ఇన్నేళ్లుగా అద్దె ఇంట్లో జీవితం గడిపాం. ఇప్పుడు మా కుటుంబానికి ఓ గౌరవం వచ్చినట్టు ఉంది అంటూ ఒక లబ్ధిదారుడు ఆనందంతో చెప్పారు.పట్టాల పంపిణీ అనంతరం, ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి మండలంలో పథకాల అమలు, నిర్మాణ పనుల పురోగతిపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు..

# మాకు ఎవడి బోడి దయ దక్షిణాలు అవసరం లేదు

**• భారత రాజ్యాంగం ప్రశ్నించే మాట్లాడే స్వేచ్ఛ కలిగించింది. • పోలీసులను రాజకీయంగా వాడుకుంటుంది మంత్రి దామోదర్ రాజనర్సింహనే**

**• బిఆర్ఎస్ నాయకులు అశోక్ కుమార్**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):**స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు అశోక్ కుమార్ మాట్లాడుతూ ఆరోజు సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గ ఉన్న చంటి క్రాంతి కిరణ్ పోలీసులను అడ్డం పెట్టుకొని రాజకీయం చేసి ఉండి ఉంటే మీ కథ వేరేలా ఉండేది ఆరోజు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ద్వారా మీ కార్యకర్తలు క్రాంతి కిరణ్ ను ఏకవచనంతో మాట్లాడుతుంటే కూడా వదిలేసాం ఎందుకంటే మేము ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ఉన్నాము కాబట్టే.ఎలక్షన్ అయిపోయినాక ఎన్నో సందర్భాల్లో పోలీసు వారు నన్నే సోషల్ మీడియాలో మంత్రి గురించి ఎక్కువ పోస్టులు పెడుతున్నావు అంట అని ఫోన్ చేసి ప్రత్యక్షంగా పిలుచుకొని హెచ్చరించింది నిజం కాదా .! నీకేమైనా డీటెయిల్స్ కావాలంటే వాట్ పల్లి పోలీస్ స్టేషన్లో కనుక్కోవచ్చు.అలా కాకుండా మొన్ననే మా అల్లాదుర్గం మండలం చిలుకూరు నవీన్ రెడ్డిని జోగిపేట్ పిఎస్ కు పిలిచింది నిజం కాదా..! ఇలా పోలీసులను అడ్డం పెట్టుకొని నీచ, చిల్లర రాజకీయం చేస్తుంది దామోదర్ రాజనర్సింహా నే కదా.అరిగిపోయిన పాత టేప్ రికార్డు మాటలు మాట్లాడుతున్నారు. ఇకపోతే 2018 నుంచి అరిగిపోయిన రికార్డు మాటలు వింటున్నాం, క్రాంతన్నకి ఎమ్మెల్యే టికెట్ రాదు టికెట్ వచ్చిన గెలువడు 2018లో బిఆర్ఎస్ పార్టీ తరుపున టికెట్ వచ్చింది అందోల్ ప్రజల ఆశీర్వాదంతో క్రాంతి కిరణ్ జయకేతనం ఎగురవేశారు.అదే మాదిరిగా 2023లో టికెట్ రాదు అన్నారు వచ్చింది వచ్చిన తర్వాత 2023 క్రాంతన్న ను లాగైనా ఓడించాలి అనే దుష్ట ఆలోచన దామోదర్ రాజ నరసింహ కుటిల రాజకీయాల వల్ల, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన దొంగ హామీల వల్ల, మీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే అంటారు సుమారు 100 కోట్ల పైగా డబ్బును ఎలక్షన్లో పంచి ఆ డబ్బు మంద బలంతో బయటపడ్డాడు అంతే తప్ప ప్రజలకు ఏదో ఓరగబెట్టడాని కాదు. నిజంగానే ఆందోల్ ప్రజలకు మేలు చేసి ఉంటే తొమ్మిది సార్లు పోటీ చేసి నాలుగు సార్లు ఎందుకు గెలిచాడు మిగతా ఐదు సార్లు దామోదర్ రాజా నరసింహ ఎందుకు ప్రజలు చి కొట్టారు మరి..? దామోదర్ రాజనర్సింహ గెలవగానే హైదరాబాద్ కి పరిమితమైతాడు అని ఏరోజు కూడా ప్రజలకు అందుబాటులో ఉండడు అనే విషయం



ఆందోల్ ప్రజలకు స్పష్టంగా తెలుసు.నేడు ఓడినా, గెలిచినా ప్రజల మధ్యలోనే ఉంటూ ప్రజాక్షేమం కోసం ఆలోచన చేసే మాజీ ఎమ్మెల్యేక్రాంతికి ఇప్పుడు అదే దుష్ట ప్రచారం తప్పుడు ప్రచారం చేస్తున్న కాంగ్రెస్. టికెట్ రాదు వచ్చిన గెలవరు అని 2028 లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ఆశీస్సులతో టికెట్ మాదే వచ్చే ఎన్నికల్లో ఆందోల్ గడ్డపై విజయ దుందుభి మోగించి బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం తథ్యం అని జోస్యం చెప్పారు.మధ్యకాలంలో అందోల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నుంచి బాగా వినపడుతున్న మాట ఆందోల్ నుంచి పారిపోతాడు అంట పైగా దామోదర్ జహీరాబాద్ సైడ్ ఎక్కువ దృష్టి పెట్టిండు అని అంటున్నారు.ఇప్పుడు జోకడం గురించి మాటలు మీరే చెప్పాలి మీ దామోదర్ ను ఇప్పుడు బాగానే జోకుతున్నావు కదా అని స్థానిక కాంగ్రెస్ నాయకులను తీవ్రంగా విమర్శించారు.బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తగా ఓడినా గెలిచినా ఒకే పార్టీలో ఉంటూ మా పార్టీ సిద్ధాంతాల ప్రకారం మమ్మల్ని నమ్మిన మా క్రాంతి కిరణ్ ఆదేశానుసారం ప్రజల కోసం పనిచేయడమే మా ప్రధాన ఏజెండా. అంతే తప్ప ఎవర్ని జోకాల్సిన అవసరం మాకు లేదు.ఒకటి మాత్రం నిజం 2028 ఎన్నికల్లో గెలిచిన తర్వాత మమ్మల్ని అలాగే మా క్రాంతి కిరణ్ ను ఏకవచనముతో అడ్డగోలుగా దూషించిన వారిని ఎట్టి పరిస్థితిలో వదిలే ప్రసక్తే లేదు.బాబు మోహన్ చెప్పిన ప్రకారం.మీ దామోదర్ లెక్క దుబాయిలో నెల్లూరు లో హైదరాబాద్ లోటస్పాండ్ లో సంగారెడ్డిలో ఇలా అక్రమంగా దొంగ ఆస్తులు ఏం లేవు కాబట్టి ఎదో ఒక పనిచేసుకునే బతుకుతాం కాలర్ ఎగరేసుకొని తిరుగుతాం అని ప్రస్తుత ఎమ్మెల్యే, మంత్రి దామోదర రాజనర్సింహ ను బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అశోక్ కుమార్ ఎద్దేవా చేశారు

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు అప్రమత్తంగా ఉండాలి

**• పంచాయతి రాజ్ మున్సిపల్ అధికారులు**

**• జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి జూన్3 (పిసి డబ్ల్యూ న్యూస్):** వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు నియంత్రణకు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలోసీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన. ముందస్తు జాగ్రత్తలపై వైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పంచాయతి రాజ్, డిఆర్డీఓ, విద్యా, ఆర్ డబ్ల్యూఎస్, సంక్షేమ శాఖల అధికారులు, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సీజనల్ వ్యాధులు నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలు, జాగ్రత్తలను గురించి వివరించారు. వ్యాధి. ప్రబలిన తదుపరి చికిత్సలు చేయడం కంటే వ్యాధులు ప్రబల కుండా ముందస్తు చర్యలు చాలా ముఖ్యమని తెలిపారు. వానాకాలంలో మలేరియా, ఫైలేరియా, మెదడు వాపు, డెంగీ, చికెన్ గున్యా, టైఫాయిడ్, డయేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఎప్పటికప్పుడు అన్ని.పరీక్షలు నిర్వహిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశారు. పరసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో అన్ని వ్యాధులను అరికట్టవచ్చని ఇందుకు గాను ప్రతి శుక్రవారం ప్రతి కుటుంబం తప్పని సరి డ్రై డే పాటించేలా అవగాహన కల్పించాలని సూచించారు. వర్షపు నీరు నిల్వ వల్ల దోమలు వ్యాప్తి జరుగుతుందని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి ఆయిల్ బాల్స్, గంభూషియా చేపలు వేసి దోమలు ప్రభల కుండా అరికట్టాలని తెలిపారు. దోమలు వ్యాప్తి జరుగకుండా ఫాగింగ్ చేయాలన్నారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ ప్రాంతాల్లో మురుగునీరు నిల్వలు, వ్యర్థాలు లేకుండా పరిశుభ్రం చేయాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులకు వ్యక్తి గత పరిశుభ్రత అలాగే వ్యాధులు ప్రబల కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు, అంగన్వాడీ. కేంద్రాల చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యాధులు. ప్రబలిన గ్రామాలల్లో వైద్య శిబిరాలు నిర్వహించి ఇంటింటి సర్వే చేసి వైద్య సేవలు అందించి వ్యాధులు ప్రభలకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ర్యాపిడ్ టీములు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. సురక్షిత. మంచినీటి సరఫరా అత్యంత ముఖ్యమని ముందిగానే కుళాయిలు, మంచినీటి పైపు లైన్లు లీకేజీలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. మంచినీటి ట్యాంకులు ప్రతి 10 రోజులకు ఒకసారి పరిశుభ్రం చేయాలని, మంచినీటిని క్లోరిన్ వేయాలని తెలిపారు. డిఆర్డీఓ, మెప్మా అధికారులు మహిళా సంఘాల సమావేశాల్లో వ్యాధులు ప్రబల కుండా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. గతంలో జ్వరాలు ప్రబలిన ప్రాంతాలను హాట్ స్పాట్ గా గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పరీక్షలు నిర్వహిస్తూ వ్యాధులు ప్రబల కుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా నవీన్, ఆసుపత్రుల సమన్వయ అధికారి డా శ్రీకాంత్, డిపిఓ వీరభద్రయ్య, డిఆర్డీఓ బాలకృష్ణ, బిసి సంక్షేమ అధికారి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టియుసిఐ ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా పెద్దపల్లి జిల్లా ప్రథమ మహాసభ జయప్రదం చేయండి




**- టియుసిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్...**

**గోదావరిఖని,జూన్03(పీసీడబ్ల్యూ న్యూస్):** గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో టి యు సి ఐ ఆధ్వర్యంలో జూన్ 3, మంగళవారం రోజున ప్రెస్ మీట్ జరిగింది. ఈ సమావేశంలో టి యు సి ఐ, రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్ మాట్లాడుతూ: కార్మిక ఉద్యమాలకు పోరాటాలకు నడిగడ్డగా రామగుండం పారిశ్రామిక ప్రాంతం నిలిచింది. కార్మిక వర్గ నాయకత్వం ఇక్కడ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకోని జిల్లా వ్యాప్తంగా ఎన్నో కార్మిక రంగాలకు విస్తరించడానికి దోహద పడ్డాయి గత 4 దశ బ్దాలుగా ఐఎఫ్టియు ఆధ్వర్యంలో అనేక రంగాలకు విస్తరించి కార్మికులు నిత్యం ఎదుర్కొంటున్న ,వివిధ రంగాల కార్మికుల్ని కూడగట్టి ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు, ధర్నాలు సమ్మెలు చేసి కార్మిక వర్గానికి అండగా నిలబడి ఎన్నో విజయాలు సాధించింది, వేతనాల పెంపు కోసం, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, కార్మిక చట్టాల అమలు కోసం వేలాదిమంది కార్మికులను ఐక్యం చేసి జిల్లాల్లో ఎన్నో సమస్యలపై పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఉంది, భారత కార్మిక వర్గం స్వతంత్రం కంటే ముందు బ్రిటీస్ ప్రభుత్వ పాలనలో కొట్లాడి పోరాడి సాధించుకున్న చట్టాలను అధికారంలోకి వచ్చిన బిజెపి ఫాసిస్ట్ ప్రభుత్వం, కార్మిక హక్కులను కాలరాస్తూ ఉన్న చట్టాలు అమలు చేయకుండా పారిశ్రామికవేతలకు, పెట్టుబడిదారులకు, ధనవంతులకు,అనుకూలమైన చట్టాలను తీసుకొచ్చింది కేంద్ర ప్రభుత్వం 44 చట్టాలను కుదించి 29 చట్టాలను సవరించే నాలుగు కోడ్లుగా మార్చి పెట్టుబడిదారులకు, ధనవంతులకు,అనుకూలంగా చట్టాలను రూపొందించడం వల్ల ఎనిమిది గంటల పని చేస్తున్న కార్మికుల వర్గం రేపు రానున్న రోజుల్లో 12 గంటలు పని చేసేటట్లు చట్టాల్లో మార్పులు తీసుకొస్తున్నారు.రానున్న రోజుల్లో శ్రమజీవులను పెట్టుబడిదారులకు బానిసలుగా మార్చబోతున్నది. ఇది ఇలా ఉండగా ఎన్ని కష్టాలు వచ్చిన కార్మిక వర్గ శ్రేయస్సు కోసం టి యు సి ఐ, కార్మిక సంఘం,నిలబడ్డది. దేశంలో వస్తున్న మార్పులు సైద్ధాంతికంగా పరిష్కరించడంలో వెనుకబడి, అతివాద ఆలోచనలు కలిగి ఉండడం వల్ల ఐఎఫ్టియు, ని మేము వదిలి పెట్టడం జరిగింది. వివిధ రాష్టాలలో టి యు సి ఐ నిర్మాణమై కార్మికులకు నాయకత్వం వహిస్తూ రిజిస్ట్రేషన్ కలిగిఉన్నది. టి యు సి ఐ లో విలీనం కావడం జరిగింది. జిల్లాలో భవననిర్మాణం, గ్రామ పంచాయతీ, రైస్ మిల్, గ్రామీణ హమాలీ,మార్కెట్ హమాలీ, మిషన్ భగీరథ, కేజీబీవీ, మధ్యాహ్న భోజనం, తో పాటు వివిధ రంగాలలో పని చేసే కార్మిక వర్గాన్ని సంఘటితం చేసి జిల్లాలో కార్మికులకు కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగు కోసం, ఎన్నో సమరశీల పోరాటాలు నిర్వహించిన ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని రంగాల కార్మికులను సంఘటితం చేసి బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించాల్సిన బాధ్యత కార్మిక వర్గానికి నాయకత్వం వహిస్తున్న టి యు సి ఐ కి ఉన్నది. ఈనెల 8వ తేదీన గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో టి యు సి ఐ, పెద్దపెల్లి జిల్లా ప్రథమ మహాసభను ఏర్పాటు చేస్తున్నాం అన్ని రంగాల కార్మికులు హాజరై మహాసభలు జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో టి యు సి ఐ, జిల్లా నాయకులు గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, గొల్లపల్లి చంద్రయ్య, గూడూరి వైకుంఠం, కలువల రాయమల్లు, తూళ్ల శంకర్ మాటేటి పోశం పాల్గొన్నారు.



## రెవెన్యూ సదస్సును ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి, జూన్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు ఆధారంగా రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించిన భూ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం భూపాలపల్లి మండలం, వజినేపల్లి గ్రామంలో జరుగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సును ఆకస్మిక తనిఖీ చేసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన భూ భారతి చట్టంపై ఏప్రిల్ మాసంలో అన్ని మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహించామని తెలిపారు. అనంతరం రేగొండ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేసి అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి విజ్ఞాపనలు, సలహాలు, సూచనలు తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఈ నెల 3వ తేదీ 20వ తేది వరకు జిల్లాలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని ప్రజలు ఇచ్చిన ప్రతి దరఖాస్తు రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆదేశించారు. వచ్చిన దరఖాస్తు పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి పట్టాలు జారీ చేస్తామని తెలిపారు. ప్రజలు రెవెన్యూ సదస్సులలో తమ భూ సమస్యలపై దరఖాస్తు ఇవ్వాలని సూచించారు.ఈ సందర్భంగా సదస్సుకు వచ్చిన ప్రజల భూములకు సంబంధించిన సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ రామస్వామి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుకను పట్టుకున్న గంగాధర ఎస్సై వంశీకృష్ణ

**గంగాధర, జూన్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి గంగాధర మండలంలో ఈ రోజున ఉదయం గంగాధర ఎస్సై వంశీ క్రిష్ణ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను ఏలగందుల నుండి గర్షకుర్తి గ్రామానికి సరఫరా చేస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను ఎస్సై గంగాధర మండలం పెద్ద అచ్చంపల్లి గ్రామంలో పట్టుకోవడం జరిగింది.వారిని విచారించగా వారు కొత్తపల్లి మండలం ఎలాగందుల గ్రామానికి చెందిన 1) AP 15 TB 5810 నంబర్ గా గల ట్రాక్టర్ ఓనర్ బోనాల పరశురామ్ మరియు డ్రైవర్ బొంతపల్లి అనిల్ కుమార్ 2) TS 02 UB 9082 నంబర్ గా గల ట్రాక్టర్ ఓనర్ , డ్రైవర్ రాచకొండ రమేష్ గా తెలిసింది వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వంశీ క్రిష్ణ తెలిపారు.



# సమస్యాత్మక రోడ్లన్నీ పూర్తి చేస్తున్నాం

● వర్షాకాలంలో ప్రధాన అంతర్గత రోడ్ల నిర్మాణాలు పూర్తి అయ్యాయి..

● 53,54 వ డివిజన్ లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని ● 100 రోజుల ప్రణాళికలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపు





**హనుమకొండ, జూన్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** నియోజకవర్గంలో సమస్యాత్మకమైన రోడ్లను నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని, వర్షాకాలంలో ప్రధాన అంతర్గత రోడ్ల పనులను త్వరగతిన చేపడుతున్నట్లు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున 53 వ డివిజన్ విజయ గణపతి కాలనీ,మహాత్మా నగర్,హన్మంత రావు నగర్ లలో రూ.85 లక్షలతో 54 వ డివిజన్ సగర కాలనీలో రూ.33 లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే గారితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గడిచిన 16 నెలలుగా నగరంలో ఉన్న ప్రధాన అంతర్గత రోడ్లను పూర్తి చేసుకున్నామని అన్నారు. ఎన్నికలలో ఈ డివిజన్ లలో తిరిగిన తరుణంలో ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నామని తెలిపారు. రెండు డివిజన్ లలో ఈ రోజు రూ. 1.05 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు,సంబధిత అధికారులు నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.నగర అభివృద్ధి,పరిశుభ్రత పట్ల రాష్ట్ర ప్రభుత్వం జూన్ 02 నుంచి సెప్టెంబర్ 10 వరకు చేపట్టిన 100 రోజుల అభివృద్ధి ప్రణాళిక,పరిశుభ్రతలో ప్రజల భాగస్వామ్యం,సహకారం కీలకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం హన్మంతరావు నగర్ లో ఉన్న ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం చేసి,దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు తమ భూములకు సంబంధించిన సమస్యపై దరఖాస్తులు ఇవ్వాలి

● తహసీల్దార్ పనిచేయకపోతే, ఆర్డీఓకు, కలెక్టర్ పిర్యాదు చేయాలి



**భూపాలపల్లి, జూన్3 (పిసిడబ్ల్యూ న్యూస్):** దున్నుకునే వాళ్ళకి అన్ని హక్కులు కల్పించి పట్టాలు ఇస్తామని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.మంగళవారం గణపురం మండలం బుద్దారం గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులలో ప్రజలు తమ భూములకు సంబంధించిన సమస్యపై దరఖాస్తులు ఇవ్వాలని ఇచ్చిన దరఖాస్తు ఆధారంగా తహసీల్దార్ విచారణ నిర్వహించి పట్టా జారీ చేస్తారని తెలిపారు. తహసీల్దార్ పనిచేయకపోతే, ఆర్డీఓకు, కలెక్టర్ పిర్యాదు చేయొచ్చని, వీళ్లు కూడా పరిష్కరించకపోతే ప్రభుత్వం ఉచిత సేవలతో ల్యాండ్ ట్రిబ్యునల్ కు వెళ్లడానికి భూ భారతి చట్టంలో అవకాశం కల్పించామని అన్నారు. ప్రజలు ఇతరులకు సమాచారం అందించి రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తు ఇవ్వాలని సూచించారు. భూ భారతిలో పట్టాలు ఇచ్చి హక్కులు కల్పిస్తా మని తెలిపారు. ప్రజలు భూ భారతి సదస్సులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. సర్వే నెంబర్ లో రెండెకరాల భూమి ఉంటే ఓక ఎకరం మాత్రమే నమోదు జరిగిందని మిగతాది సర్వే నంబర్లు నమోదుగాక రైతుల ఎన్నో ఇబ్బందులు పడ్డారని తెలిపారు. మనభూమి వేరొకళ్ళు దున్నుకుంటుంటే ఎవరికి చెప్పినా ప్రయోజనం లేకుండా పోయిందని ఇబ్బందులు పెట్టే పరిస్థితి ఏర్పడిందని అలాంటి అలాంటి సమస్యలు పరిష్కరించాలని గత ప్రభుత్వం తెచ్చిన ధరణిని రద్దు చేసి భూ మాత చట్టం తెచ్చినట్లు తెలిపారు. ధరణి సమస్యలు పరిష్కరించాలని ఏ రెవెన్యూ అధికారి దగ్గరికి వెళ్లినా పరిష్కరించలేక అనేక ప్రజలు అవస్థలు పడ్డారని అలాంటి పరిస్థితులలో రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు చెప్పిన విధంగా ధరణి రద్దు చేసి ప్రజలకు ఉపయోగపడే పారదర్శకమైన భూ భారతి చట్టం తీసుకొస్తామని ప్రకటించారని, ప్రకటించిన ప్రకారం శాసన సభ ఆమోదం ద్వారా ఏప్రిల్ 14న భూ భారతి చట్టాన్ని తెచ్చినట్లు వివరించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహణకు నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారాం గ్రామ సభలు జరుగుతాయని స్పష్టం చేశారు. జూన్ 3 నుంచి 20 తేది వరకు అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు జరుగుతాయని అన్నారు. రెవెన్యూ అధికారులు షెడ్యూల్ ప్రకారం అన్ని గ్రామాలకు వస్తారని భూ భారతి రెవెన్యూ సందస్సులలో సమస్యలపై ప్రజలు దరఖాస్తులు పూర్తి చేసి ఇవ్వాలని ఆయన సూచించారు. వచ్చిన దరఖాస్తులు ఆధారంగా పహాని, రెవెన్యూ మ్యాప్ లో పరిశీలిస్తారని ఆయన తెలిపారు. భూ సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు వారి యొక్క సమస్యలకు సంబంధించినటువంటి విజ్ఞాపనలు అందజేయాలన్నారు. విచారణ తదుపరి సమస్యలు పరిష్కారానికి నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. 20 తేది వరకు అన్ని గ్రామాలలో సదస్సులు నిర్వహించి దరఖాస్తుల స్వీకరిస్తామని, వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు సదస్సులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోతహసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపిడిఓ భాస్కర్, సింగిల్ విండో అధ్యక్షులు కుమార్ యాదవ్, డిసిఎమ్మెస్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు

● సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు జన్మదినం సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆదేశాల మేరకు సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ శ్రేణులు హరీష్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.సంగారెడ్డి పట్టణ, కొండాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి హరీష్ రావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ CDC చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, చింత సాయినాథ్, విజేందర్ రెడ్డి, డా.శ్రీహరి, మధుసూదన్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులను, కార్మికులను, కర్షకులను ఉద్యమంలో భాగస్వామ్ చేయడంలో కెసిఆర్ తర్వాత హరీష్ రావు అని అన్నారు. అభివృద్ధి కామికుడు కష్టపడే తత్వం హరీష్ రావు దని పేర్కొన్నారు. ముందు తరాలకు రాజకీయాన్ని ఆదర్శంగా నిలిపే వ్యక్తి హరీష్ రావు అని అన్నారు. నిండు నూరేళ్ళు చల్లగ ఆరోగ్యంగా ఉండే విధంగా భగవంతుడు ఆశీర్వదించాలని కోరారు. అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ప్రజలకు సమస్య ఉందంటే 108 అంబులెన్స్ లాగా హరీష్ రావు అందుబాటులో ఉంటారని వారు కొనియాడారు.కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, వేణుగోపాల్ స్వామి, మండల అధ్యక్షులు మందుసూదన్ రెడ్డి, చక్రపాణి, కౌన్సిలర్లు జీవి శ్రీనివాస్, విఠల్, అజ్జు, అశ్విన్, విఠల్ రెడ్డి,బత్తుల శ్రీనివాస్ , ఇంద్రారెడ్డి , సంతోష్ రెడ్డి, నవీన్ ,యువత అధ్యక్షులు వాజిత్, మైనార్టీ జనరల్ సెక్రటరీ అజీమ్, ఎస్ సి సెల్ ప్రెసిడెంట్ కాసిని శ్రీకాంత్, మసూద్ , నాగరాజ్ , పరుశురాం ,యువత కార్యదర్శి చింటూ, కార్మిక సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు, మోహన్, బేసిబ్, గొల్ల ఆంజనేయులు, రాజు , అఖిల్, సమీ, పవన్ వెంకటేశ్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలి

● సంగారెడ్డి జిల్లా జడ్పీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశం

● వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడి




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు పై జడ్పీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరై జిల్లా లో అమలవుతున్న వివిధ పతకాల తీరు తెన్నులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి జిల్లాలో జీరో విద్యుత్ సరఫరా, సబ్సిడీ గ్యాస్,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,సన్నబియ్యం ,విత్తనాలు, ఎరువులు, వానాకాలంలో ముందస్తు చర్యలు,నూతన రోడ్ల నిర్మాణాలు,గ్రామాల మధ్య రోడ్ల విస్తరణ,రోడ్ల అనుసంధానం, నూతన భవన నిర్మాణాలు,ఆరోగ్య కేంద్రాల్లో మందుల స్టాక్ వివరాలు, ధాన్యం కొనుగోళ్లు, ఇతర అంశాల పై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ జీరో విద్యుత్ సరఫరా, సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు అర్హులను ఇంకా గుర్తించి అందించాలన్నారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా జరగాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో ఇసుక కొరత లేదన్నారు. ఇంకా ఎవరైనా బేస్మెంట్ పూర్తి చేసిన వారికి చెక్కులు అందించక పోతే చెక్కులు త్వరగా అందించాలన్నారు.అర్హత గల పేదలందరికీ రేషన్ కార్డులు అందించి వారికి సన్నబి య్యం పతకం తో లబ్ది చేకూర్చాలననారు. జిల్లా లో రైతులకు సరిపడా ఎరువులు, విత్తనాలు, అందుబాటులో ఉన్నాయన్నారు. వానాకాలం లో రైతాంగం ముందస్తు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. గ్రామాలు ఆర్థికంగా బలోపేతం కావాలంటే రోడ్లు ముఖ్యం అన్నారు. రోడ్లు అనుసంధానం చేస్తే విద్య, ఉపాధి మార్గాలు పెరుగుతా యన్నారు.ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో మందులు పూర్తి స్థాయిలో నిల్వ ఉండాల న్నారు. అధికారుల సమన్వయంతో జిల్లా ను మరింత అభివృద్ధి వైపు నడపాలన్నారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టరు చంద్రశేఖర్, మాధురి, జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వాట్సాప్ ద్వారా వైద్యం చేస్తున్న కరీంనగర్ ప్రభుత్వ డాక్టర్లు...

● ఎక్కడో ఉండి ఆన్లైన్ లో రోగులకు మందులు రాస్తున్నారు ● కరీంనగర్ ప్రభుత్వ పెద్ద దవాఖానాలో డాక్టర్ల నిర్లక్ష్యం. ● ప్రభుత్వ డాక్టర్ లు వాట్సాప్ ద్వారా డ్యూటీ చేస్తున్నారు, వాట్సాప్ ద్వారా మందులు వ్రాస్తున్న ఘటన వెలుగు చూసింది. ● జిల్లా ఆసుపత్రి పరిపాలన విభాగం అస్తవ్యస్తం.




**కరీంనగర్,జూన్03(పీసీడబ్ల్యూ న్యూస్):** చిన్న పిల్లలకు వైద్యం వికటిస్తే ఎవరు బాధ్యులు అంటూ ఆగ్రహం గంటలు గంటలు నిరీక్షించి వెళ్తే డాక్టర్లు ఉండడం లేదు ఇతరులు వైద్యం చేస్తున్నారు.డాక్టర్ కుర్చీలో డాక్ట ర్ ఏ అనుకుని రోగులు చూపించుకుంటున్నారు, అను మానం కలిగి నిలదీస్తే డాక్టర్ బయట ఉన్నారు. వాట్సాప్ ద్వారా తెలుసుకుని ట్రీట్మెంట్ రాస్తున్నాను అని బాయ్ సమాధానం ఇచ్చాడు చిన్న పిల్లలకు వైద్యం వీకటిస్తే ఎవరు భాధ్యత వహిస్తారు ....?డ్యూటీ లో ఉండాల్సిన డాక్టర్లు అందుబాటులో లేక పోవడానికి కారణం ఏంటి ...? ప్రభుత్వాల నుండి లక్షల జీతాలు తీసుకుంటూ ప్రైవేట్ ఆసుపత్రు లలో డ్యూటీలు చేస్తు న్నారా...? అంటూ నిలదీసిన రోగుల తల్లిదండ్రులు మరో పక్క హాస్పిటల్ పి,ఆర్,ఓ కు సంప్రదించడానికి ఎన్ని సార్లు ఫోన్ చేసిన లిఫ్ట్ చెయ్య డం లేదని గతంలో కూడా పలు మార్లు ఘటనలు జరిగిన పద్ధతి మరడం లేదని రోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారుప్రభుత్వ దవాఖానా లకు పేద ప్రజలే వెళ్తారుపేదల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఇలాంటి వారికి శాశ్వతంగా ఉద్యోగం నుండి తొలగిం చి చట్టరీత్య కఠినంగా శిక్షించాలి అని రోగులు కోరుతున్నారు.